నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
# నేటిధాత్రి®
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 15-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 168 రూ॥ 6.00




# బకాయిలున్న మిల్లర్లకు వడ్లు ఇవ్వొద్దు!

## దొంగ మిల్లర్లను గుర్తించి ఏరివేయండి?




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## సివిల్ సప్లయ్‌పై సబ్ కమిటీ సత్తా చూపిస్తుందా? కాలయాపనతో దాట వేస్తుందా..?

- దళారుల ముసుగులో వున్నవారిని గుర్తించి తప్పించండి.
- ఇంత కాలం దోచుకున్నదంతా కక్కించండి.
- ఏజెన్సీల పేరుతో దగా చేసిన వారిపై కేసులు నమోదు చేయండి!
- దళారుల అవతారంలో వున్న వారికి మిల్లులే లేవు!
- అసలైన మిల్లర్లకు దళారులతో సంబంధం లేదు.
- యూనియన్ల పేరుతో చెలామణీ అవుతున్న వారి బకాయిలు వసూలు చేయండి!
- దళారీ వ్యవస్థకు చరమగీతం పాడండి!
- ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిని తప్పించండి.
- వారి ప్రమేయం లేకుండానే మిల్లర్లకు నేరుగా వడ్లు ఇవ్వండి.
- డిపాజిట్లను వ్యతిరేకిస్తున్న వాళ్లంతా బకాయిదారులే!
- డిపాజిట్లు చెల్లిస్తే తిరిగి బకాయిలకింద పోయాయని భయం!
- ఈ విషయంలో సబ్ కమిటీ కఠినంగా వ్యవహరించాలి.
- నీతిగా వ్యాపారం చేసేవారినే నమ్మండని మిల్లర్ల డిమాండ్.
- దొంగ మిల్లర్లను నమ్మి మళ్ళీ మళ్ళీ మోసపోవద్దని అసలైన మిల్లర్ల సూచన.
- దొంగ మిల్లర్ల మూలంగా వ్యవస్థ మీద అపనమ్మకం పెరుగుతోంది.
- మిల్లర్లందరినీ సమాజం దోషులుగా చూస్తోంది.
- కొన్ని జిల్లాలోనే కాదు అన్ని జిల్లాలో దాడులు చేయండి.
- దాడులు చేసి అధికారులు ఎందుకు మమ అనిపించడం మానుకోండి.
- మిల్లర్లపై కేసులెందుకు నమోదు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు.
- ఇలా అయితే వేల కోట్లు ఎప్పుడు వసూలు చేస్తారు?
- డిపాజిట్లు చేయడానికి అసలైన మిల్లర్లు ససేమిరా అనడం లేదు.
- బకాయిలు ఎక్కడ చెల్లించాల్సి వస్తుందోనని డిపాజిట్లు వద్దంటున్నారు.
- ఫ్రీగా వడ్లు తీసుకోవడం అలవాటు చేసుకొన్న దొంగ మిల్లర్లకు మింగుడు పడడం లేదట!
- సబ్ కమిటీ పకడ్బందీ నిర్ణయాలు చేస్తేనే బకాయిలు వసూలౌతాయి.
- మిల్లర్లకు ముకుతాడు వేస్తేనే బకాయిలకు మోక్షం వస్తుంది.
- బకాయిలు ఇప్పటికైనా వసూలు చేయకపోతే ఇక అంతే సంగతులు.
- ఇంకా కాలయాపన చేస్తే మొదటికే మోసం వస్తుంది.
- సామాన్యుల నుంచి చిన్న చిన్న బకాయిలు ముక్కు పిండి వసూలు చేస్తారు.
- ఇంటి పన్ను కట్టకపోతే చావు డప్పు మోగిస్తారు.
- ఆదాయపు పన్ను కట్టకపోతే దాడులు చేస్తారు.
- ప్రభుత్వానికి వేల కోట్ల బకాయిలున్న మిల్లర్లను ఎందుకు వదిలేస్తున్నారు.
- పదేళ్ల నుంచి చర్యలకు ఎందుకు ఉపక్రమించలేదు.
- వ్యవసాయమే ప్రధాన ఆదాయమైన మన దేశంలో సాగు సంపదను దోచుకుంటే ఎందుకు చూస్తూ ఊరుకుంటున్నారు.
- బకాయిలు వేల కోట్లకు చేరుకున్న సివిల్ సప్లయ్ ఎందుకు మొద్దు నిద్ర వీడడం లేదు!
- దొంగ మిల్లర్లను వదిలేస్తారా!
- దళారుల కొమ్ము కాస్తూనే వుంటారా!
- అధికారికంగా లూటీ చేస్తున్నా కళ్లు మూసుకుంటారా?

10వ పేజీలో




నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY





మంగళవారం 15-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 168 రూ॥ 6.00




## ప్రధాని మోడీతో అతిషి భేటీ

సీఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి

3 లో

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారంనాడు




# 'అలయ్ బలయ్' తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపింది



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని రేపింది అలయ్ బలయ్ కార్యక్రమం. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులు కోల్పోవడం బాధగా ఉందన్నారు.
వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దసరాకి గ్రామం గ్రామం అంతా జమ్మి పెట్టుకుంటూ అలయ్ బలయ్ తీసుకునే గొప్ప సంస్కృతి కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగిందన్నారు. కానీ, నేడు పండుగపూట సంగారెడ్డిలో కలుషిత నీళ్లు తాగి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



మేము మిషన్ భగీరథ ద్వారా సురక్షిత నీళ్లు ఇస్తే, అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతనవడం లేదని మండిపడ్డారు.
రైతుబంధు లేదు, బతుకమ్మ చీరెలు లేవు, రుణమాఫీ కాలేదు. డిసెంబర్ 9 పోయింది, పంద్రాగస్టు పోయిందని విమర్శించారు. నిన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. డిసెంబర్ 9 కి రుణమాఫీ పూర్తి చేస్తాం అంటున్నాడు. ఏడాది కాలం గడిపారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు. కేసీఆర్ ఇచ్చినవే ఇచ్చి డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ..భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ రాష్ట్రం నిదర్శనం అన్నారు.




## ఉద్యోగ కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం
- అందుకు అనుగుణంగా పాలసీల రూపకల్పన
- సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

3 లో

**అమరావతి,నేటిధాత్రి:** 'ఉద్యోగ కల్పన ప్రథమ లక్ష్యం' అనేదే ప్రభుత్వ విధానమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా పాలసీలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్



## ఉక్కిరిబిక్కి చేస్తున్న వైవిధ్య వాతావరణం

- గ్లోబల్ వార్మింగ్, క్యుములోనింబస్ మేఘాల ప్రభావం
- అప్పుడే ఎండ..అప్పుడే వానల పరిస్థితి
- అడపాదడపా తప్పని కరెంట్ కోతలు


**హైదరాబాద్,నేటిధాత్రి:** అక్టోబర్ నెలలో సాధారణంగా చలి ఉండాలి. కానీ ఇప్పుడు భిన్నమైన

7 లో

## ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీ

- ఉచితం పేరుతో టిడిపి నేతల జేబుల్లోకి డబ్బు
- ట్విటర్ వేదికగా మరోమారు జగన్ విమర్శలు

**అమరావతి,నేటిధాత్రి:** ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంపై మాజీ సీఎం వైఎస్ జగన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో



3 లో

ఎక్కడైనా ఉచితంగా ఇసుక లభిస్తుందా అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని

## ముక్కుపిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం

భారీగా పెరిగిన ఆర్టీసీ టికెట్ ధరలపై హరీష్ రావు సీరియస్

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఆర్టీసీ టికెట్ ధరలు పెరిగాయి. దీనిపై హరీష్ రావు సీరియస్ అయ్యారు. ఆర్టీసి టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన

3 లో



## మోండాలో ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం

- స్థానికుల ధర్నాతో కుమ్మరిగూడలో ఉద్రిక్తత
- ఆలయాన్ని సిపితో కలసి సందర్శించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:** సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ నవివాపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసమైంది. దీంతో స్థానికంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసమైందని ఉదాయన్నే



తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని

3 లో

## కొండా సురేఖ వ్యాఖ్యలపై కేటీఆర్ పరువు నష్టం



- పరువుకు భంగం కలిగించినందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
- 18వ తేదీకి వాయిదా వేసిన నాంపల్లి కోర్టు

**హైదరాబాద్,నేటిధాత్రి:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356

3 లో



## బలమైన నాయకత్వమే రాష్ట్రానికి దిశ

- చంద్రబాబు అనుభవంతో అభివృద్ధికి అడుగులు
- చంద్రబాబు దిశా నిర్దేశంలో వడివడిగా పరుగులు
- కలసికట్టుగా ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్నాం
- గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించే ప్రయత్నం
- పల్లె పండగ' వారోత్సవాల్లో పవన్ కళ్యాణ్

**విజయవాడ,నేటిధాత్రి:** బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని, చంద్రబాబు విజనరీ నేత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అందుకే దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నామని అన్నారు. అనుకున్న విజయాన్ని సాధించాం. రాష్ట్ర శ్రేయస్సు సంకల్పం బలంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన'పల్లె పండగ' వారోత్సవాలను డిప్యూటీ సీఎం

3 లో

## ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువ

- సాధారణస్థాయి వారితో పోటీ పడలేక పోతున్నారు
- వికాలాంగుల కోసం జాబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,నేటిధాత్రి:** ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు





ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం

3 లో

## మా ఇండ్లను కూల్చకండి..

### మూసీ పరివాహక ప్రాంతాల్లో వెలిసిన హైకోర్టు స్టే ఆర్డర్లు

**హైదరాబాద్,నేటిధాత్రి:** మూసీ సుందరీకరణ పేరిట.. లక్షలాది ఇండ్లను నేలమట్టం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు ఇండ్లకు రెడ్ మార్క్ వేశారు. కొంతమంది నివాసితులను కూడా ఖాళీ చేయించారు అధికారులు. ఈ క్రమంలో కోట్ల రూపాయాలు పోసి కొన్న తమ ఇండ్ల జోలికి రావొద్దంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొందరు హెచ్చరించారు. అయినప్పటికీ రేవంత్ సర్కార్ ముందడుగు వేయడంతో.. బాధితులు హైకోర్టును ఆశ్రయించారు.
ఇక తమ ఇండ్లను కూల్చివేయదంటూ





మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని చైతన్యపురి, ఫణిగిరి కాలనీ, సత్యానగర్, కొత్తపేటలో మూసీ పరివాహక ప్రాంతాల్లో ఏ ఇంటి వద్ద చూసిన కోర్ట్ స్టే లే దర్శనమిస్తున్నాయి. దాదాపు 100 ఇండ్ల యజమానులు కోర్టు స్టే తెచ్చుకున్నారు.





## దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు జరిగినట్లు వెల్లడి

**హైదరాబాద్,నేటిధాత్రి:** దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు

3 లో

## క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలి సహా నలుగురు ఐఏఎస్‌లు

తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్..

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు






3 లో

ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన

## దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటన

- 16,17 తేదీల్లో చెన్నైలో విచారణ
- సమాచారం ఉంటే ఇవ్వాలని రైల్వే శాఖ వినతి

**చెన్నై,నేటిధాత్రి:** ఈనెల 11న తమిళనాడులోని కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును మైసూరు- దర్భంగా



ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదంలో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. కాగా ఈ

3 లో

# మోండాలో ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం

- స్థానికుల ధర్నాతో కుమ్మరిగూడలో ఉద్రిక్తత
- ఆలయాన్ని సిపితో కలసి సందర్శించిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసమైంది. దీంతో స్థానికంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసమైందని ఉదాయన్నే తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని ప్రభుత్వం కఠినంగా ఉండాలని చెబుతున్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయం అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలియడంతో ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో స్థానికులు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలయం వద్దకు చేరుకున్నారు. సీపీ సీవీ ఆనంద్‌తో కలిసి గుడి లోపలికి వెళ్లి పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఘటనాస్థలికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. సికింద్రాబాద్‌లో ఈ మధ్య కాలంలో ఆలయాల్లో విగ్రహాలు తరచూ దుండగులు ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి కేసులు ఈ మధ్య కాలంలోనే రెండు నమోదు అయ్యాయి. రెండు రోజుల క్రితం ఓ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారు. ఆదివారం రాత్రి మరో విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విగ్రహం ధ్వంసం కేసులో ఓ వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. ఆ ప్రాంతంలో అనుమాస్పదం గా తిరుగుతున్న వ్యక్తికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. మరికొందుర పరారైనట్టు స్థానికులు చెబుతున్నారు స్థానికులు చెప్పిన ఆనవాళ్ల ప్రకారం పరారైన వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను కూడా పరిశీలిస్తున్నారు. విగ్రహం ధ్వంసమైన ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. గుడిలోపలికి వెళ్లి వివరాలపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని దేవాలయాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని అన్నారు.

# బలమైన నాయకత్వమే రాష్ట్రానికి దిశ


**విజయవాడ,నేటిధాత్రి:**
బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని, చంద్రబాబు విజనరీ నేత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అందుకే ధృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నామని అన్నారు. అనుకున్న విజయాన్ని సాధించాం. రాష్ట్ర శ్రేయస్సు సంకల్పం బలంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె పండగ' వారోత్సవాలను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కృష్ణా జిల్లా కంకిపాడులో దీనికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.95.15 లక్షలతో రోడ్లు, మినీ గోకులాలు, పునాదిపాడులో రూ.52 లక్షలతో 2 అంతర్గత రహదారులు, రూ.54 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. మా ఆకాంక్ష అంతా ఒక్కటేనని, రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలి.. పల్లెల్లో వెలుగులు నిండాలి. ఇవన్నీ జరగాలంటే వైకాపా ప్రభుత్వం దిగిపోవాలని గట్టిగా కృషి చేశాం అని వివరించారు. ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాం. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతికపరమైన ఆమోదం ఇచ్చాం. రూ.4,500 కోట్ల నిధులు విడుదల చేస్తున్నాం. పంచాయతీల్లో పనులపై డిస్‌ప్లే బోర్డులు ఉండాలి. దాపరికం లేకుండా అన్ని వివరాలు అందులో కనిపించాలి. మేం ఎంత పారదర్శకంగా ఉన్నా.. వ్యవస్థలో వ్యక్తులు కూడా బలంగా ఉండాలని పవన్ అన్నారు. నాలుగోదఫా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తనకు స్ఫూర్తి. అని, ఆయన అపారమైన అనుభవం రాష్ట్రానికి బలం అని పవన్ అన్నారు. నాయకుడి కష్టం, అనుభవం రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసినవాళ్లం అవుతాం. అందుకే ఆరోజు కలిసి వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నా. అప్పుడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని అనిపిస్తోంది. తెదేపా, భాజపా, జనసేన బలంగా నిలబడటం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, భాజపా నేతల బలం కూటమి ప్రభుత్వానికి మేలు చేకూర్చుతాయి. క్యాబినెట్ సహా అధికారులతో జరిగే సమావేశాల్లో చూస్తుంటా. వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలంగా మాట్లాడుతుంటారు. శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండలనే దానిపై దిశానిర్దేశం చేస్తుంటారు. కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. కాకినాడలో ఓ ఐఎఫ్ఎస్ అధికారి మా పేరు చెప్పి డబ్బులు అడుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశించాను. ఈ ప్రభుత్వంలో అలాంటి వ్యక్తుల ప్రమేయం ఉండొద్దని స్పష్టంగా చెప్పాను. లంచాల ప్రభుత్వం కాదిది.. నిలబడే ప్రభుత్వం అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. గుడివాడ నియోజకవర్గంలో 43 గ్రామాల్లో నీటి సమస్యను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన దృష్టికి తీసుకొచ్చారని పవన్ తెలిపారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు బూతులు, శాపనార్థాలు తప్ప ఈ నీటి సమస్య గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. వెంటనే గ్రామీణ నీటి సరఫరా అధికారులు ప్రతీ గ్రామానికి బృందాలను పంపి నీటి నాణ్యత పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సంవత్సరానికి రూ.10 వేల కోట్లు

ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రానికి నిధులు వస్తాయని, దీనిద్వారా నైపుణ్యం లేని వ్యక్తులకు ఉపాధి అందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పని చేయడానికి సిద్ధంగా ఉన్నవారికి 15 రోజుల్లో పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. 15 రోజుల్లోగా పని కల్పించకపోతే నిరుద్యోగ భృతిని అందించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు. దానికి అనుగుణంగా ప్రతీఒక్కరికీ ఉపాధి కల్పించేలా పని చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 30వేల అభివృద్ధి పనులు, 4500 కోట్లు ఖర్చు. ప్లలె ప్లలెలో పండగ వాతావరణం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన మార్క్ పాలన చూపిస్తున్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్ర సచివాలయం వరకు అనేక మార్పులు చేస్తూ వస్తున్నారు. గత ఐదేళ్ల పాలనను పూర్తిగా గాడి తప్పించారని అభివృద్ధిని మరిచి పోయారని ఆరోపిస్తూనే వాటిని సరి చేసి ప్రగతి పట్టాలు ఎక్కిస్తున్నామని చెబుతున్నారు. అందులో భాగంగా ప్రజలకు మేలు చేసే ఉద్దేశంతోపాటు తమ మార్క్ పాలన చూపించేందుకు కీలక నేతలతో ప్రయత్నిస్తున్నారు. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ తొలిసారిగా అధికారంలో ఉన్నారు. ఆయనపై చాలా అంచనాలు ఉన్నాయి. ఆయన తీసుకున్న శాఖలు కూడా నేరుగా ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవే. అందుకే వాటిని బేస్ చేసుకొని తన మార్క్ పాలన ప్రజలకు అందివ్వాలని చూస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే గ్రామ సభలతో రికార్డుల మోత మోగించారు. ఇప్పుడు అలాంటి ఇంకో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పల్లె పండగ వారోత్సవాలు పేరుతో గ్రామాల్లో రోడ్లు ఇతర మౌలిక సదుపాయలపై దృష్టి పెట్టారు. ఐదేళ్ల పాటు రాష్ట్రంలోని ప్రతి ప్లలె నిర్లక్ష్యానికి గురైందని చెబుతున్న పవన్ కల్యాణ్ వాటిని ప్రగతి బాటలో తీసుకొస్తామని అంటున్నారు. అందుకు గ్రామసభల ద్వార ప్రజలకు కావాల్సినవి తెలుసు కోవడం, వారికి ఉపాధి కల్పించే మార్గాలు పరిశీలించిన ఆయన...ఇప్పుడు పనులు కేటాయిస్తున్నారు. అక్టోబర్ 14 నుంచి పల్లెపండగ పేరుతో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4,500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 30 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో జరిగే కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా పవన్ పాల్గొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పవన్ కల్యాణ్ ప్రారంభించిన తర్వాత మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని పనులు ప్రారంభించారు. నుంచి వారం రోజుల పాటు ఈ ప్లలె పండగ వారోత్సవాలు జరుగుతాయి. అంటే 20వ తేదీ వరకు అభివృద్ధి పనులకు అధికారులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేస్తున్నారు.



# ఉద్యోగ కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం
- అందుకు అనుగుణంగా పాలసీల రూపకల్పన
- సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**అమరావతి,నేటిధాత్రి:**
'ఉద్యోగ కల్పన ప్రథమ లక్ష్యం' అనేదే ప్రభుత్వ విధానమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా పాలసీలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై సచివాలయంలో అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కొత్త పాలసీతో భారీగా పెట్టుబడులు తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. సమగ్ర మార్పులతో 7-8 శాఖల్లో కొత్త పాలసీలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని చంద్రబాబు అన్నారు. కొత్త పాలసీలపై అధికారులు 3 నెలలుగా సమగ్ర కసరత్తు చేశారు. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా వివిధ డ్రాఫ్ట్ పాలసీలు రూపొందించారు. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్న ముఖ్యమంత్రి... ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా ఏపీ పారిశ్రామిక విధానం అత్యుత్తమం గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పారిశ్రామిక అభివృద్ధి నూతన పాలసీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు. పాలసీలు అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడిదారులకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే సంస్థలకు అదనంగా 10శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ ఉండనుంది. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త' అనే కాన్సెప్ట్‌తో ఎంఎస్ఎంఈ పాలసీ ఉండాలని చంద్రబాబు తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక హబ్ తీసుకురావాలని నిర్ణయించారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్‌ల కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో హబ్‌కు అనుబంధ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో సెంటర్‌కు ఒక్కో మల్టీనేషనల్ కంపెనీ మెంటార్‌గా ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆక్వా, పౌల్ట్రీ రంగంలో వచ్చిన విధంగా ఫుడ్ ప్రాసెసింగ్‌లోనూ ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు అవసరమైన విధానాలపై చర్చించారు. ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5 శాతం ఇన్సెంటివ్ వచ్చే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీపైనా చర్చించారు. మరింత కసరత్తు తరువాత కేబినెట్ ముందుకు ఈ పాలసీ రానుంది.

# ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోస్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బ్జడెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు.

# ముక్కుపిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం

భారీగా పెరిగిన ఆర్టీసీ టికెట్ ధరలపై హరీష్ రావు సీరియస్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఆర్టీసీ టికెట్ ధరలు పెరిగాయి. దీనిపై హరీష్ రావు సీరియస్ అయ్యారు. ఆర్టీసి టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు. టికెట్ ధర రూ. 140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ. 200 చెల్లించాల్సిన పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే, పండుగ వేళ ప్రభుత్వం పెంచిన చార్జీ రూ.420 అని మండిపడ్డారు. బస్సుల సంఖ్య పెంచకుండా, టికెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే నా ప్రజా పాలన ముఖ్యమంత్రి గారు..? అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు. హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే, పండుగ వేళ ప్రభుత్వం పెంచిన చార్జీ రూ.420 అని మండిపడ్డారు. బస్సుల సంఖ్య పెంచకుండా, టికెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే నా ప్రజా పాలన ముఖ్యమంత్రి గారు..? అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు.

# దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటన

- 16,17 తేదీల్లో చెన్నైలో విచారణ
- సమాచారం ఉంటే ఇవ్వాలని రైల్వే శాఖ వినతి

**చెన్నై,నేటిధాత్రి:**
ఈనెల 11న తమిళనాడులోని కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును మైసూరు- దర్భంగా ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదంలో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది. ఈ నెల 16, 17వ తేదీల్లో భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంపై చెన్నైలో రైల్వే ఉన్నతాధికారులు దర్యాప్తు చేయనున్నారని రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఘటనకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే ప్రజలు తమను సంప్రదించాలని దక్షిణ రైల్వే సోషల్ మీడియా వేదికగా ప్రకటన వెలువరించింది. రైలు ప్రమాదంపై అధికారులు భిన్న కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమా? సిగ్నలింగ్ వైఫల్యమా? కుట్ర కోణమా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎవరి వద్ద అయినా ఆధారాలు ఉంటే..వాటితో పాటు చట్టబద్ధమైన విచారణకు హాజరు కావాలని కోరారు. కాగా ఈ కేసు విచారణ పార్క్ టౌన్‌లోని చెన్నై డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) కార్యాలయంలో రైల్వే భద్రత కమిషనర్ నేతృత్వంలో జరగనున్నట్లుగా వెల్లడించారు. మైసూరు నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా బిహార్‌లోని దర్భాంగ వెళ్లాల్సిన భాగమతి ఎక్స్‌ప్రెస్ (12578) రైలు శుక్రవారం వేగంగా వచ్చి తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో 13 కోచ్‌లు పట్టాలు తప్పాయి. కొన్ని చెల్లాచెదురుగా పడిపోగా, మరికొన్ని ఒకదాని పైకి మరొకటి ఎక్కాయి. ఈ ప్రమాదంపై స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు తిరువళ్లూరు పోలీసులు నాలుగు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి ఎన్ఐఏతో సహా వివిధ ఏజెన్సీల బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

# మా ఇండ్లను కూల్చకండి..

మూసీ పరివాహక ప్రాంతాల్లో వెలిసిన హైకోర్టు స్టే ఆర్డర్లు

**హైదరాబాద్,నేటిధాత్రి:** మూసీ సుందరీకరణ పేరిట.. లక్షలాది ఇండ్లను నేలమట్టం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు ఇండ్లకు రెడ్ మార్క్ వేశారు. కొంతమంది నివాసితులను కూడా ఖాళీ చేయించారు అధికారులు. ఈ క్రమంలో కోట్ల రూపాయాలు పోసి కొన్న తమ ఇండ్ల జోలికి రావొద్దంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొందరు హెచ్చరించారు. అయినప్పటికీ రేవంత్ సర్కార్ ముందడుగు వేయడంతో.. బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. ఇక తమ ఇండ్లను కూల్చివేయదంటూ మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని చైతన్యపురి, ఫణిగిరి కాలనీ, సత్యానగర్, కొత్తపేటలో మూసీ పరివాహక ప్రాంతాల్లో ఏ ఇంటి వద్ద చూసిన కోర్ట్ స్టేలే దర్శనమిస్తున్నాయి. దాదాపు 100 ఇండ్ల యజమానులు కోర్టు స్టే తెచ్చుకున్నారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై కేటీఆర్ పరువు నష్టం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేరొన్నారు. ఇచ్చిన గడువు ముగిసిన నేపథ్యంలో మంత్రిపై పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. తాను ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తొమ్మిదేండ్లకుపైగా రాష్ట్ర మంత్రిగా పనిచేశానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగు తున్నానని తెలిపారు. రాష్ట్రానికి ప్రపంచ దేశాలనుంచి పెట్టుబడులు సాధించేందుకు రాష్ట్రం తరఫున విదేశాల్లో జరిగిన అనేక సమావేశాలకు హాజరయ్యానని తెలిపారు. రాష్ట్ర పురోగతికి అంకితభావంతో పనిచేసి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సైతం అందుకున్నట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై మంత్రి సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని, ఆమె వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలను, సోషల్ మీడియాలోని కథనాలను, పలు టీవీ ఛానల్లో వచ్చిన వార్తలను పెన్‌డ్రైవ్‌లో నిక్షిప్తంచేసి కోర్టుకు సమర్పించారు. పత్రికల్లో వచ్చిన క్లిపింగ్‌లను, ఫోటోలను పిటిషన్‌కు జోడించి దాఖలు చేశారు. కొండా సురేఖ గతంలో కూడా ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేసి, ఎన్నికల సంఘంతో చీవాట్లు తిన్న విషయాన్ని కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలను రాజకీయపరమైన వ్యాఖ్యలుగా మాత్రమే కాకుండా ప్రణాళికబద్ధంగా చేసిన కుట్రగా చూడాలని కేటీఆర్ తన పిటిషన్‌లోవిజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాల పరిగణలోకి తీసుకొని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కోర్టును కోరారు. కాగా అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి సంచలనాన్ని సృష్టించాయో అందరికీ తెలిసిందే. అంతేకాకుండా కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి అనేక కామెంట్స్ కూడా చేశారు. ఈ క్రమంలో కొండా సురేఖ వ్యాఖ్యలపై కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు.

# దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు జరిగినట్లు వెల్లడి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా? అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

# క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలి సహా నలుగురు ఐఏఎస్‌లు..

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రధాని మోడీతో అతిషి భేటీ

సీఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిసోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంబకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.



# ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడి

**అమరావతి,నేటిధాత్రి:**
ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంపై మాజీ సీఎం వైఎస్ జగన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇసుక లభిస్తుందా అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని ప్రశ్నించారు. ఇసుక కొందామంటే వైసీపీ ప్రభుత్వంలో కన్నా రెండింతలు అధికంగా ధర ఉందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఇసుక విక్రయించడం ద్వారా రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవని.. ఇప్పుడు అది కూడా లేదని అన్నారు. మరి ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుంది చంద్రబాబు అని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిలదీశారు. గత ప్రభుత్వం మీద నిందలు వేసి, అబద్దాలు చెప్పి, ఇప్పుడు ఇసుక వ్యవహారంలో చంద్రబాబు చేస్తున్నదేంటి? అందుకే చంద్రబాబునే అడుగుతున్నా రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇసుక లభిస్తోందా? లభిస్తే ఎక్కడో చెప్పగలరా? మా ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవి, ఇప్పుడు అది కూడా లేదు. అసలు ఇసుక కొందామంటేనే మా ప్రభుత్వంలో కన్నా రేటు రెండింతలు ఉంది. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ ఊరూరా డప్పువేసిన విషయాన్ని మరిచిపోయారా? ఇది ప్రజలను పచ్చిగా మోసం చేయడం కాదా? అధికార దుర్వినియోగంతో ఇసుక చుట్టూ ఒక మాఫియాను మీరు ఏర్పాటు చేయలేదా? భరించలేని రేట్లతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారా? లేదా? అంటూ ప్రశ్నలు గుప్పించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచే టీడీపీ, ఆ కూటమికి చెందిన పార్టీల నేతలు దోచేస్తున్నారు. కొండల్లా ఉండే ఇసుక నిల్వలు కొన్నిరోజుల వ్యవధిలోనే మాయం అయిపోయాయన్నది నిజంకాదా?2014-19 మధ్య ప్రభుత్వ ఖజానాకు ఒక్క రూపాయి కూడా ఆదాయం రానీయకుండా పక్కా అవినీతి పథక రచనతో ఇసుకను దోచేసిన వ్యవహారం మళ్లీ ఇప్పుడు పునరావృతం అయ్యిందన్నది వాస్తవం కాదా? అధికారంలోకి వచ్చి 4 నెలలు అయినా ఇప్పటికీ స్పష్టమైన ఇసుక విధానం లేదు. పేరుకు ఉచితం అంటున్నారంతే.. మొత్తం వ్యవహారం అంతా చంద్రబాబు, ఆయన ముఠా వల్ల, ముఠా కోసం, ముఠా చేతులమీదుగా నడుస్తోంది. పాలసీని ప్రకటించకుండా ప్రజలంతా దసరా పండుగలో ఉంటే, దొంగచాటుగా టెండర్లు పిలవడం నిజంకాదా చంద్రబాబు? దేశంలో ఎక్కడా చూడని విధంగా ఉద్దేశపూర్వకంగా కేవలం 2 రోజులు మాత్రమే గడువు ఇచ్చింది మీ స్వార్థం కోసం కాదా? ఎవ్వరినీ టెండర్లలో పాల్గొనకుండా దౌర్జన్యాలకు పాల్పడిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. అదే గతంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక అత్యంత పారదర్శకంగా ఇసుక విధానాన్ని అమలు చేసింది. దోపిడీలకు అడ్డుకట్టవేసి ఇటు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, అటు వినియోగదారునికీ సరసమైన ధరకు అందించింది. ప్రజలకు తక్కువ ధరకు ఒకవైపు ఇస్తూ మరోవైపు రాష్ట్ర ఖజానాకు డబ్బులు వచ్చేట్టుగా చేసింది. రేట్లపై సెబ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేసి తప్పులకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు తీసుకుంది. తద్వారా ఏడాదికి రూ.750 కోట్ల ఆదాయాన్ని ఖజానాకు వచ్చేలా చేసింది. మరి మీ హయాంలో ప్రభుత్వానికి ఒక్క రూపాయి రావడం లేదన్నది వాస్తవం కాదా? ప్రజలకూ ఉచితంగా అందడంలేదన్నది నిజం కాదా? అని నిలదీశారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం

## లిక్కర్ 'లక్' దక్కింది.. 4 షాపులు దక్కించుకున్న 'గణేష్'



**దేస్క్, నేటిధాత్రి:** ఇటీవల గణేష్ నవరాత్రుల సందర్భంగా.. మీడియా లో పాపులరైన ఖమ్మం జిల్లా వాసి కొండపల్లి గణేష్.. మరోసారి వార్తల్లో నిలిచారు. ఏపీలో జరిగిన మద్యం దుకాణాల కేటాయింపులో లాటరీ ద్వారా ఏకంగా 4 దుకాణాలు దక్కించుకుని తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. పుట్టపర్తిలో - 1, నంద్యాలలో 3 షాపులు దక్కించుకుని మరోసారి ప్రముఖుడయ్యాడు. గణేష్ నవరాత్రుల సందర్భంగా గేటెడ్ కమ్యూనిటీ అయిన 'మై హెూం భుజ' లో జరిగిన లడ్డూ వేలం పాటలో గణేష్ ఏకంగా రూ. 29 లక్షలకు లడ్డూ దక్కించుకుని ట్రెండింగ్ లో నిలిచిన విషయం విదితమే.

# సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ కరువు




▶▶ పేదల బియ్యం దళారుల పాలు.- అందరికీ ముడుపులు ముట్టాయంటున్న బియ్యం మాఫియా బియ్యం మాఫియా పై, సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

**భద్రాచలం, నేటిధాత్రి:**

భద్రాచలం కేంద్రంగా సరిహద్దు రాష్ట్రాలకి చౌక ధరల బియ్యం తరలి పోతున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదు... కొందరు చౌక దుకాణదారులు వినియోగదారులకు కిలో రూపాయలు 10 చెల్లిస్తూ వారిని వద్ద నుంచి నేరుగా %ుణా% బియ్యం తీసుకొని దళారులకు 15, 16 రూపాయలకు అమ్ముతున్నారు. అంటే కూర్చున్న చోట నుండి కింటాకు 500 రూపాయలతో పాటు ప్రభుత్వం ఇచ్చే కమిషన్ బస్తాల విక్రయానికి ఆధారంగా ఆదాయం చౌక దుకాణదారుడుకి సమకూరుతోంది.. మరి కొంతమంది రేషన్ డీలర్లు దుకాణదారులను మభ్యపెట్టి బియ్యం బాగోలేదని చెప్పి నగదు ఇచ్చి పంపించేస్తున్నారు. వీరు కూర్చున్న దగ్గరనే బస్తాకు 500 సంపాదిస్తూ నెలకు సుమారు ఒక్కొక్క షాపు నుండి 100 కింటాల నుంచి 120 క్వింటాల వరకు బయటకు విక్రయిస్తూ నెలకు 70, 80 వేలు సంపాదిస్తూ ఏడాదికి లక్షల గడిస్తున్నారు. వీరికి దళారులు అడ్వాన్స్ గా నెలకు ముందే 30 వేల నుండి 50 వేలు, లక్ష రూపాయల వరకు అడ్వాన్స్ చెల్లిస్తూ వాళ్ల ఆటోలో తరలిస్తున్నారు. ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన బియ్యాన్ని రేషన్ దుకాణదారులు, దళారులు దర్జాగా అమ్ముకుంటూ నెలకు లక్షల్లో సంపాదిస్తున్నారు. అడిగితే ఎవరికి ఇవ్వాల్సినవి వారికి ఇస్తున్నాం అనే సమాధానం చెబుతున్నారు. ప్రజలెవరు రేషన్ షాపులు ఇచ్చే బియ్యాన్ని తినట్లేదని అందుకే మేము అమ్ముతున్నాము, దళారులు కొంటున్నారనే విధమైన నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం కోసమెరుపు. ఒక్క భద్రాచలంలోనే 21 పైగా చౌక దుకాణలు ఉన్నాయి. నెలకు లక్షల్లో చేతులు మారుతున్నాయి. కూర్చున్న చోటనే వీరికి దర్జాగా వేళల్లో జీతం వచ్చినట్టు ధనం వస్తోంది. ఇందులో బినామీలు చాలామంది ఉన్నారు. దళారీలు ఆటోలు కొనుగోలు చేసి ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్ ఆంధ్ర ప్రాంతాల్లో ఉన్న దళారులకు 20 రూపాయలకు విక్రయిస్తున్నారు. వారు వారి అవకాశాన్ని బట్టి రీసైకిలింగ్ మిల్లర్లకు లేదా ఒరిస్సా ఛత్తీస్ ఘడ్ దళారులకు 25 నుంచి 30 రూపాయలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.. భద్రాచలం మన్యం కేంద్రంలో దీనిపై ఎవరూ నిఘా పెట్టడం లేదు సివిల్ సప్లై అధికారులు దృష్టి పెట్టకపోవడం, పట్టించుకోకపోవడం అవకాశం ఉన్నంత వరకు దోచుకుంటున్నారు. రెవిన్యూ సివిల్ సప్లై అధికారులు పేద ప్రజలకు ఇచ్చే విజయాన్ని కొంతమంది వ్యక్తులు అడ్డదారులు అమ్ముకోవడాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే గాని ఇటువంటి అక్రమ దందాలకు అడ్డు కట్ట పడదు. దీనిపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను

## ప్రొఫెసర్ సాయిబాబా మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరనిలోటు

♦ జైల్లో సరైన వైద్యం అందించకుండా కేంద్రమే సాయిబాబాను హత్య చేసింది
♦ సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు

**కరీంనగర్, నేటిధాత్రి:**




అణగారిన వర్గాలను పోరాటం వైపు నడిపించిన సేనాధిపతి సాయిబాబా అని, ఆయన మృతి పౌరహక్కుల ఉద్యమానికి తీరని లోటని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయిబాబా మృతిపై సోమవారం వారు స్పందిస్తూ సాయిబాబాది సాధారణ మృతికాదని కేంద్రం చేసిన హత్య అని ఆరోపించారు. తొంబై శాతం అంగవైకల్యంతో ఉన్న ఆయనపై నక్సలైటుగా ముద్రవేసి ఉపా చట్టం క్రింద ఏండ్ల తరబడి జైల్లో పెట్టి దుర్మార్గంగా వ్యవహరించిందని, అందువల్లే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతి చెందారన్నారు. జైల్లో ఉన్న సమయంలో వారి మాతృమూర్తి మరణించిన అంత్యక్రియలు కూడా హాజరు కావడానికి బెయిలు ఇవ్వకుండా ఎన్డీఏ ప్రభుత్వం నిరాకరించిందని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయిబాబా తొంబై శాతం అంగవైకల్యం కలిగిన వికలాంగత శరీరానికి కాదని మనసుకు కాదని భావించి ఉన్నత చదువులు చదివి ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఇంగ్లీష్ చాలా సంవత్సరాల పాటు బోధించారని ఒక మేధావిగా, రచయితగా, మానవహక్కుల కార్యకర్తగా, ఉద్యమకారుడిగా అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాయిబాబా పోరాడారని, వికలాంగులకు, దళితులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు అండగా, వారి హక్కులకోసం పోరాడిన సాయిబాబా మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటని, ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడేందుకు కృషి చేయాలని అదే ఆయనకు నిజమైన నివాళి కాగలదన్నారు. సాయిబాబా పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల కోసం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయం అన్నారు.

## డాక్టర్ పట్టా అందుకున్న సుస్మిత ను అభినందించిన ఎమ్మెల్యే సత్యం

**కరీంనగర్, నేటిధాత్రి:**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామానికి చెందిన అమీర్ శెట్టి సుస్మిత బిఏఎంఎస్ బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ పట్టా అందుకున్న సందర్భంగా సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. కర్ణాటకలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ నుండి పట్టా అందుకున్నది. ఎనిమిదవ తరగతి వరకు మాత పాఠశాలలో, పదవ తరగతి వరకు ఎన్టీఆర్ మోడల్ పాఠశాల, ఇంటర్మీడి యట్ నారాయణ కాలేజీలో విద్యను అభ్యసించింది. డాక్టర్ పట్టా అందుకున్న సుస్మితను స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## కోటగుళ్లు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం, నేటిధాత్రి:**



గణపురం మండల కేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు సోమవారం గణపురం వాస్తవ్యులు హైదరాబాదులో నివాసం ఉంటున్న హెచ్ఎండిఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవల్ల వనజ, గురువయ్య దంపతులు, అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన శామంతుల విజయలక్ష్మి, వీరన్న టీచర్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## దుర్గామాతకు మొక్కిన మొక్కును తీర్చుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

➤ దుర్గామాత యూత్ అసోసియేషన్ వారికి ఎమ్మెల్యే లక్ష రూపాయలు అందజేత

**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్రలో ఆదివారం ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ముందు గుమ్మడి కాయకొట్టి గత సంవత్సరంలో అమ్మవారికి మొక్కిన మొక్కు ను తీర్చుకున్నారు. ఆయన మొక్కులో భాగంగా దుర్గ మాత పూజలో దుర్గ మాత యూత్ అసోసియేషన్ వారికి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లక్ష రూపాయలు అందజేశారు. దుర్గామాత అసోసియేషన్ యూత్ వారు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డాక్టర్ చారి హాస్పిటల్ లో హర్షవర్ధన్ ను శాలువతో సన్మానించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి పనిలో విజయం కలగాలని దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరి పైన చిరకాలం ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత యూత్ అసోసియేషన్ వారు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరుగు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి.(జేఏసీ )సభను జయప్రదం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**

15.10.2024 న ఖమ్మం పట్టణం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ లో జరుగు ఎస్సీ . వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి (జేఏసీ )ఆధ్వర్యంలో జరుగు సభకు భారీగా తరలి రండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి (జేఏసీ )జిల్లా కన్వీనర్ . మధుసూదన్ రావు (చిన్ని ), సలహాదారులు దాసరి నాగేశ్వర్ రావు, వాసుమల్ల సుందర్రావు, కో. కన్వీనర్ లు దాసరి శేఖర్, కూరపాటి రవీందర్, దారా చిరంజీవి,ఎడెల్లి గణపతి, రమణ మూర్తి,పల్లంటి రమేష్, మహిళా (జేఏసీ) కన్వీనర్ మేరుగు అనసూర్య, కో. కన్వీనర్ నక్కా సృజన, జేఏసీ నాయకులు మేతిని లక్ష్మి ల నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి భారీగా తరలి వెళ్లనున్న మాల మహానాడు కార్యకర్తలు, అభిమానులు, యువకులు, విద్యార్థులు, మహిళలు. మరియు తదితరులు పాల్గొన్నారు

## బుద్ధుడు చూపిన మార్గంలో నేటి యువత ప్రయాణించాలి


▶▶ ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యాలి

**చిట్యాల, నేటిధాత్రి:**



సోమవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించినలి రోజును పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ హింస వలన ప్రాణాలు కోల్పోతాం అహింస వలన ప్రేమను మనుషులు స్వేచ్ఛగా జీవించ వచ్చుని చెప్పిందే బౌద్ధం కనుక "అశోక చక్రవర్తి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించారని చెప్పారు. మహా బోదిసత్వ గౌతమా బుద్ధుని బోధనలు సూచనలు నచ్చి అశోక చక్రవర్తి 5268 సంవత్సరాల క్రితం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగాపూర్ లో 5 లక్షల మందితో బౌద్ధ మతాన్ని స్వీకరించారనిలి తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ఈ బౌద్ధం చాలా ఉపయోగపడుతుందన్నారు. మొట్టమొదటి సారిగా అశోక చక్రవర్తి హింసను వదిలి అహింస మార్గాన్ని ఎంచుకోని బౌద్ధాన్ని స్వీకరించాడని తెలిపారు. చెడును వదిలి మంచిని జీవితంలోకి తీసుకురావడమే దమ్మ చక్ర పరివర్తనలి అంటారు. ఈ మతంలో మారణహెూమాలు యుద్ధాలు జరుగవని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి కుల మతాలకు అతీతంగా అందరినీ చైతన్య వంతులను చేస్తు ఆ మహనీయుల ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుక రావడానికి నేటి యువత పాటుపడాలని అన్నారూ,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకుడు కనకం తిరుపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొంరు నాయకులు దబ్బెట రవి ముసాపురి నరేష్ గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయంలోప్రజావాణి



**రామయంపేట (మెదక్) నేటిధాత్రి:** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం రోజు మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో నేడు భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఐదు వచ్చినట్లు ఆమె తెలిపారు. వాటిని పరిశీలించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని ఆమె పేర్కొన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను అందజేసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**మొగుళ్లపల్లి నేటిధాత్రి:**



ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ మొగుళ్లపల్లి మండలంలోని కోర్కిశాల మోడల్ స్కూల్ లో 2015-2016 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. పాఠశా లలో చదివిన విద్యార్థులు డాక్టర్స్ గా,సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకేచోటుకు చేరుకొని ఆప్యాయంగా పలకరించు కున్నారు. ఒకరినొకరుప అలింగనం చేసుకొని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ అక్బర్,మహెూముద్, విక్రమ్, కొమురెల్లి, ప్రతిభా, శైలజ విద్యార్థులు కట్ల రాకేష్, అనిల్, దానవేణి దేవేందర్,మాధవి, అనూష కల్పన పూజిత అఖిల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా, నేటిధాత్రి:**



మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం గ్రామంలో ముఖ్యఅతిథి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారితో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ క్రీడల బహుమతి ప్రధాన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ మాట్లాడుతూ దివంగత నందన్ స్మారకార్థం వారి తల్లిదండ్రులు క్రీడలు నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ గారు కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కరీంనగర్ జిల్లాకు మరియు రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతుండడం చాలా హర్షించదగ్గ విషయమని. రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు క్రీడలను దేశవ్యాప్తంగా ప్రోత్సహిస్తుందని డాక్టర్ రామకృష్ణ అన్నారు. యువతి యువకులు క్రీడల వైపు మొగ్గుచూపి వచ్చే ఒలంపిక్స్ లో భారతదేశం కలలుగన్న మెడల్స్ ను తప్పకుండా సాధిస్తారని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

# హ్యాకర్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పరకాల, నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా పరకాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు కొన్ని గ్రూపులలో కొంతమంది అపరిచిత వ్యక్తులు(హ్యాకర్స్) పిఎం కిసాన్ అనే యాప్ పేరుతో లింక్ లను ఫార్వర్డ్ చేయడం జరుగుతుందని అది ఎవరైనా ఓపెన్ చేసినట్లయితే ఫోన్ హ్యాక్ అవుతుందని పరకాల ప్రాంత ప్రజలు తెలియని లింక్లు ఏమైనా వస్తే ఓపెన్ చేయద్దని మీ బ్యాంక్ ఖాతాలో డబ్బులు పోయే అవకాశాలు ఉన్నాయని ఏదైనా ఫోన్ హ్యాక్ అయినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరకాల సీఐ క్రాంతికుమార్ తెలిపారు.

# కాశిబుగ్గ దసరా ఉత్సవాలకు శాశ్వత స్థలాన్ని కేటాయిస్తాం

**కాశీబుగ్గ నేటిధాత్రి:**
వరంగల్ తూర్పు కాశిబుగ్గ ప్రాంతంలో గత 38 సంవత్సరాలుగా దసరా ఉత్సవ సమితి నిర్వహిస్తున్న రావణాసుర వధ దసరా వేడుకలకు శాశ్వత స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని అటవీశాఖ, పర్యావరణ,మరియు దేవాదాయ శాఖ,మంత్రి కొండాసురేఖ తెలియజేశారు. కాశిబుగ్గ చిన్న వడ్డేపల్లి చెరువు( పద్మనగర్) ప్రాంతంలో శనివారం నిర్వహించిన రావణాసుర వధ దసరా వేడుకలకు కొండ సురేఖ ముఖ్యఅతిథిగా, మరియు విశిష్ట అతిధులుగా డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ శాసన మండలి సభ్యులు బసవరాజ్ సారయ్య,నగర మేయర్ గుండు సుధారాణి,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఇంతేజార్గంజ్ సీఐ షుకూర్,జ్యోతి ప్రజ్వల చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజకుమార్ ఏర్పాటుచేసిన రావణాసుర ప్రతిమ, మిరమిడ్లు గొలుపే బాణాసంచా చూపరులను ఆకట్టుకున్నాయి. డిప్యూటీ స్పీకర్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ కాశీబుగ్గ దసరా వేడుకలు ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు అని తెలిపారు. శాసనమండలి సభ్యులు బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా తనకు కాశిబుగ్గతో చాలా అనుబంధం ఉందన్నారు. ఉత్సవ సమితికి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఉత్సవ సమితి వినతి మేరకు ఉత్సవాలు కావాల్సిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కాశీబుగ్గ దసరా ఉత్సవాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు కాశీబుగ్గ ప్రజానీకానికి దసరా శుభాకాంక్షలు తెలియజేసినారు. దసరా ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్య స్వామి,కాశీబుగ్గ దసరా ఉత్సవాల కొరకు గతంలో అసెంబ్లీలో ప్రస్తావించిన కొండా సురేఖకు ఉత్సవ సమితి ఎప్పుడు రుణపడి ఉంటుందని రాష్ట్ర మంత్రులుగా ఉత్సవ స్థలానికి శాశ్వత స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరినారు.



రావణాసుర వధ తిలకించడానికి కాశీబుగ్గ,ఏనుమాముల, గీసుకొండ, లక్ష్మిపురం, మొగిలిచర్ల తో పాటు చుట్టు 15 డివిజన్ల నుండి సుమారు 50 వేల మంది ప్రజానికం హాజరైనారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్, 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య,19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు వన్నాల వెంకటరమణ. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల్ నవీన్ రాజ్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,కార్యదర్శి గోరంటల మనోహర్, చిలువేరు శ్రీనివాస్, కోశాధికారి గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, సంయుక్త కార్యదర్శి సిద్ధూ శ్రీనివాస్, సిలువేరు థామస్,రామ యాదగిరి, రాచర్ల శ్రీనివాస్, సిందం చంద్రశేఖర్, గుల్లపల్లి సాంబశివుడు, గుర్రపు సత్యనారాయణ, మార్టిన్ లూథర్, వెలిశాల రమేష్ బాబు, మార్త ఆంజనేయులు, దుబ్బ శ్రీనివాస్, బాకం హరిశంకర్, గణిపాక సుధాకర్, క్యాతం రవీందర్, ములుక సురేష్, చిలువేరు పవన్, దేవర ప్రసాద్,తోట బాలరాజ్, నాగవెల్లి సునీల్, కుసుమ సతీష్, చిలువేరు రాజు, గుజ్జుల రాకేష్ రెడ్డి, బాల మోహన్, క్యాతం రంజిత్, అల్లి అజయ్ బాబు,ముచ్చర్ల ప్రభాకర్,సొల్లేటి రాఘవచారి, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.
- డిగ్రీ, పీజి కలాశాల యాజమాన్యాలతో చర్చలు జరపాలి.
- విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడకుండా చూడాలి.

ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్

**కాశిబుగ్గ నేటిధాత్రి:**
ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలపై గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవరించడం తగదని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ఆరోపించారు.గత మూడు ఏళ్లుగా వేల కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉండడం వలన డిగ్రీ మరియు పీజీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ చదువు పూర్తి అయిన సర్టిఫికెట్లు తీసుకోవడంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు.మరో వైపు డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు లెక్చలర్లకు జీతాలు ఇవ్వలేక,అద్దె భవనాల కిరాయిలు కట్టలేక తీవ్ర సంక్షోభంలో కొట్టిమిట్లాడుతున్నారు అని ఆయన అన్నారు. ఈ తీవ్ర సంక్షోభమైన పరిస్థితులలో ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా యూనివర్సిటీల పరిధిలో ఉన్నటువంటి డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బందు కు పిలుపునిచ్చిన సందర్భంలో విద్యార్థులు తీవ్ర నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు.అందువల్ల తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి సమస్యను పరిష్కరించే దిశగా చొరవ తీసుకుని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్



బకాయిలను విడుదల చేయాలని హకీం నవీద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబాకు నివాళులు

**కాశిబుగ్గ నేటిధాత్రి:**
వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ చమాన్ అమరవీరుల స్తూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా కి నివాళులర్పించడం జరిగింది. ఈ నివాళుల కార్యక్రమానికి తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు (టిఏకేఎస్) ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజాస్వామిక సాప్నికుడు 90 శాతం అంగవైకల్యం ఉండి కూడా ఉద్యమాల ప్రజా ఉద్యమాలకు దిక్సూచి తొమ్మిది సంవత్సరాలు జైల్లో నిర్బంధించబడి అనేకమైన బాధలు పడుతూ బీజేపీ ప్రభుత్వం అబద్ధం కేసులలో ఇరికించి బెయిల్ కూడా ఇవ్వకుండా తొమ్మిది సంవత్సరాలు జైల్లో పెట్టడం జరిగింది.అదే కాకుండా అక్కడనే చంపాలని కుట్రలు కూడా చేసింది అని అన్నారు.ఆయన భార్య, కూతురు, సహచరులు చేసిన న్యాయ పోరాట




ఫలితం వల్ల ఈ సంవత్సరం విడుదల కావటం జరిగింది.శ్రామిక వర్గ ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ డాక్టర్ జి ఎన్ సాయి బాబా నిన్న రాత్రి 8:30 నిమిషాలకు నిమ్స్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. ఆయన మరణం శ్రామిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నాము అని పేర్కొన్నారు. ఆయన ఆశలు కొనసాగించాలని పీడిత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మైదం బాబు, శ్యాంసుందర్, మైదం పాణి సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా అధ్యక్షుడు బైరబోయిన ఐలయ్య ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు, కాంపల్లి రాజన్ బాబు, ఆకుల కుమారస్వామి, రమేష్,రవి, నలగంటి ప్రేమ్ సాగర్, గజ్జ చందు సోషల్ మీడియా కన్వీనర్ , బెల్లంకొండా కరుణాకర్ఎండి అక్బర్,సీపీఐఎం ఎల్ న్యూ డెమోక్రసీ తదితరులు పాల్గొన్నారు.

# పనులు సకాలంలో పూర్తి చేయాలి



- నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ కు సూచన
- 16వ డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్.

**కాశిబుగ్గ నేటిధాత్రి:** వరంగల్ మహా నగర పాలకసంస్థ 16వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ పర్యటించారు. డివిజన్ పరిధిలోని జాన్ పాక లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మానయ్య గల్లీలో నూతనంగా ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణం నాణ్యతతో కూడిన మెటీరియల్ వాడాలని, సకాలంలో పూర్తి చేయాలని, కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో జాన్ పాక గ్రామ బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు ఎండీ ఆరిఫ్ ,గాడ్డ్దల రాజు,బోనాల రమేష్,రామ్ దేవ్,రహీమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీను



**పరకాల, నేటిధాత్రి:**
పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణంలో అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ అధ్యక్షతన పట్టణంలోని రెండో వార్డులో ఇందిరమ్మ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ ఒంటెరు చిన్న సారయ్య,పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి,ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,కాంగ్రెస్ నాయకులు బొచ్చు రవి, బొచ్చు మోహన్,మడికొండ లలిత,బొచ్చు కట్టయ్య, మడికొండ చంద్రావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆన్ మ్యాన్డ్ ఉద్యోగుల వేతనాలు పెంచడం హర్షణీయం

**డేస్క్, నేటిధాత్రి:**
ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్‌లినేటి ధాత్రి మొగుళ్ళపల్లి టిజి ఎన్పిడిసిఎల్ కంపెనీలో విద్యుత్ ఆన్ మ్యాన్డ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న ఆన్ మ్యాన్డ్ కార్మికుల వేతనాలు పెంచడం హర్షణీయమని తెలంగాణ విద్యుత్ ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్ ఆశభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆన్ మ్యాన్డ్ వర్కర్లకు కొంతమేర జీతాలు పెరగడం సంతోషమని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఎంప్లాయిస్ ను రెగ్యులరైజ్ చేస్తామని కొంతమందిని మాత్రమే ఆర్టిజన్లుగా గుర్తించడం జరిగిందని ఆన్ మ్యాన్డ్ వర్కర్లను విస్మరించడం జరిగిందని ఆన్ మ్యాన్డ్ వర్కర్లు రెగ్యులర్ ఎంప్లాయిస్ తో సమానంగా పనిచేస్తున్నప్పటికి ఈపిఎఫ్, ఈఎస్ఐ లేదని సాకుతో ఆర్టిజన్లుగా గుర్తించలేకపోయారని రెగ్యులర్ అయ్యేంత వరకు ఇదే ఐకమత్యంతో పోరాడాలని ఆన్ మ్యాన్డ్ కార్మికుల సీల్డ్ వేతనాల పెంపుదలకు కృషి చేసిన ప్రభుత్వానికి, యాజమాన్యానికి ఎన్పిడిసిఎల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి,ఐఎన్టియుసి 327 యూనియన్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్,సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ టిఆర్వికే ఎస్ అధ్యక్షులు జాన్సన్, 1104యూనియన్



పెద్దలు సాయిబాబలకు ఆన్ మ్యాన్డ్ కార్మికుల తరుపున కిరణ్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవాలయంలాంటి లైబ్రరీ జీవాలకు ఆవసంగా మారింది

## లైబ్రరీ ఆవరణం దుర్వసన జల్లుతున్న పట్టింపులేదా

**పరకాల, నేటిధాత్రి:**
పట్టణంలోని గ్రంథాలయంలోవివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకుల పరిస్థితి దిన దిన గండంగా మారింది. అక్కడ పాములు,పిల్లులకు అవాసంగా మారి అక్కడ రోజూ భయాందోళనకు గురి అవుతూ ప్రిపేర్ అవుతున్నారు.ప్రతీ రోజు గ్రంథ పాలకునికి చెప్పినా కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అభ్యర్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు.గ్రంథ పాలకుడు వచ్చేదే వారానికి రెండు రోజులు అందులో ఆయారం గాయారం అన్నయట్టు ఉంటది ఆయన వ్యవహారమని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పాఠకులు వాపోతున్నారు.స్థానిక ఎమ్మెల్యే,జిల్లా



కలెక్టర్ పరకాల లైబ్రరీలో సమస్యలు పరిష్కరించాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న లైబ్రేరియన్ పై చర్యలు తీసుకోవాలని వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులు కోరుతున్నారు.

# పేద కుటుంబాలను ఆదుకోవాలి

- మౌలిక సదుపాయాలు కల్పించండి.
- మంత్రి కొండా సురేఖ ఆదుకోవాలి.
- 58 59 జీవో ప్రకారం గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి
- గ్రీవెన్స్ సెల్ లో గుడిసె వాసుల విజ్ఞప్తి.




**కాశిబుగ్గ, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల కేంద్రంలో గల జక్కలొద్ది గుడిసె వాసులు సోమవారం సందర్భంగా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పేద ప్రజలను ఆదుకోవాలని స్థానిక మంత్రి కొండా సురేఖను నిరుపేద ప్రజలు వేడుకుంటున్నారు.వివరాల లోకి వెళ్తే జక్కలొద్ది గుడిసె వాసులందరు వరంగల్ జిల్లా కలెక్టర్ ను గ్రీవెన్స్ లో కలసి మాకు మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది.కానీ అక్కడే గ్రీవెన్స్ లో విధులు నిర్వహిస్తున్న ఖిలా వరంగల్ ఎమ్మార్వో గుడిసె వాసులను అవహేళన చేసినట్టు మాట్లాడటం చాలా బాధాకరమన్నారు. మీరందరూ గుడిసెలను ఖాళీ చేయాలని అంటున్నారు. గుడిసె వాసులందరికీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ అందరికీ పట్టాలి ఇస్తానని మాకు మాట ఇవ్వడం జరిగిందని చెప్పారు. గుడిసె వాసులు ఎమ్మార్వో కు తమ గోడును వెల్లబుచ్చుకున్నా ఎమ్మార్వో మాత్రం ఎవరు చెప్పినా ఏంటమ్మా ,మీకు ఏమైనా పట్టా ఉందా అని గుడిసె వాసులను ఇబ్బంది పెట్టడం జరిగింది. వరంగల్ లో సొంత ఇండ్లు లేక, కిరాయిలు కట్టలేక, నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమి లో నిరుపేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మీ అందరికీ పట్టాలు ఇస్తామని మీరందరూ కూడా 58,59 జీవో ప్రకారం అందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఆనాటి ప్రభుత్వం చెప్పిన విధంగా మేము దరఖాస్తు చేసుకున్నామన్నారు.కలెక్టర్ ఆఫీస్ నుండి ప్రతి ఇంటికి వచ్చి సమాచార సేకరణ కూడా చేయడం జరిగింది.తరువాత ఆనాటి ప్రభుత్వం కొన్ని మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం జరిగింది అని అన్నారు. కానీ ఇప్పుడు మాత్రం ఖిలా వరంగల్ ఎమ్మార్వో అందరు కాళీ చేసి వెళ్ళిపోవాలి అనడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంత్రి చెప్పిన అధికారులు వినకపోవడం ఏంటని మా బాధలు ఇంకా ఎవరికి చెప్పుకోవాలని బాధపడుతున్నారు. ఇప్పటికైనా మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే గుడిసె వాసులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మైదం వినోద,ఎత్తారి శోభా,రాజేష్, దువ్వటి రమ్య, విజయమ్మ, చెందర్,కమలమ్మ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**నర్సంపేట, నేటిధాత్రి:**
నర్సంపేట మండలంలోని బానోజీపేట గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పదో తరగతి 2007-2008 బ్యాచ్ విద్యార్థులు మరియు అప్పటి ఉపాధ్యాయులు, విద్య కమిటీ చైర్మన్ గోపు మమత ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం అప్పటి ప్రధానోపాధ్యాయులు రిటైర్డ్ పీ.జీ.హెచ్ఎం కోడెం ఈశ్వర మూర్తి అధ్యక్షతన ఘనంగా జరిగింది.సుమారు 16 సంవత్సరాల కిందట విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఎస్ఎస్సి ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులు కలిసి వారి పాతజ్ఞాపకాలు , ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.గత విద్యార్థి దశ నుంచి వారి వైవాహిక జీవితం, ఆలనా పాలనా, విద్యాభ్యాసాలు,వారి జీవితంలో నిలదొక్కుకున్న విధానం తదితర అంశాలు ఒకరినొకరు పంచుకొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాగిత యాకయ్య,కుంచారపు రాంరెడ్డి, మహమ్మద్ మస్తాన్ ,అంకేశ్వరపు కుమారస్వామి , రాపాల అశోక్, అంబిరరూ సోమయ్య, ,విద్యార్థులు రాజేందర్ ,ఆలీ ,బి.అనిల్ సుమన్, నాగరాజు,ఎం. అనిల్ ,రాజు ,సందీప్, మధుకర్, భాస్కర్, మానస ,నవత ,సునీత, కల్పన ,రజిత ,లావణ్య, సలేంద్ర, మమత, దివ్యశ్రీ, అనూష ,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరి పై ఉంటయి



**భద్రాచలం నేటిధాత్రి:**
ఈరోజు భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా అశోక్ నగర్ కాలనీ యూత్ వారు ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఇంత గొప్ప అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కమిటీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ వారికి, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గాడి విజయ్, రాజేష్ కమిటీ సభ్యులు పితాని భాను, కల్లూరి భాను, రాజమండ్రి దుర్గ, దావీద్, సతీష్, రాంపండు, మణికంఠ, పవన్, పీటర్ కమిటీ సభ్యులు, స్వాములు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ సంస్కరణలతోనే సురాజ్యం సాధ్యం !




**నేటిధాత్రి డెస్క్:**
కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తం చేసామని ప్రధాని మోడీ గత దశాబ్ద కాలంగా పదేపదే ప్రకటి స్తున్నారు. దేశం ఆర్థిక అభివృద్ధిలో దూసుకుని పోతోందని అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. వీటిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు అంత్యోదయ అన్నయోజన కింద సరఫరా చేసే ఉచిత బియ్యం పథకాన్ని వచ్చే డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే పేదరికం ఉన్నట్లా లేనట్లా అన్నది గమనించాలి. ధరలు దాడులు చేస్తుంటే.. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు వీటి గురించి పట్టించుకోవడం లేదు. ధరలను అదుపు చేసే ప్రయత్నాలు చేయడం లేదు. ధాన్యం రాశులు కుప్పలుతెప్పలుగా మూలుగుతున్నా బియ్యం ధరలు అదుపు కావడం లేదు. కూరగయాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. పప్పులు, ఉల్లిగడ్డలు, నూనెల ధరలు కూడా అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్నాయి. ధరలను అదుపు చేసే విషయంలో కేంద్రం కనీసంగా అయినా రాష్ట్రాలతో మాట్లాడడం లేదు. ఎంతసేపు రాజకీయాలు, ఎన్నికల గొడవ తప్ప ప్రజల అవస్థలు పట్టడం లేదు. రాజకీయ అవినీతి కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాల్లో మార్పులు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. అందుకు తగ్గ కఠిన శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. ఈ క్రమంలో రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచాలి. జనాభా నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలి. పాలకుల్లో మార్పులు రావడం లేదు కనుక ప్రజల్లో చైతన్యం రావాలి. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయి స్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఇలా చేయడం వల్ల కొందరే అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చెలాయిస్తున్నారు. ఐదేళ్ల కాలానికి ఎన్నికైతే మరో ఐదేళ్ల అధికారం కోసం మాత్రమే ఓటుబ్యాంక్ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్ధతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్ముల కాలాన్ని పరిగణించాలి. దానిని కూడా నాలుగేళ్లకే కుదించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తేనే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 77 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. రాజకీయ నేతలను నిలదీయాలి. గ్రామస్థాయిలో నిలదీతలను ప్రజలు అలవర్చుకోవాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. వారి కుటుంబాలను యావత్తూ రాజకీయాల్లోకి దింపి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలాగే ఒక్కచోట నుంచి పోటీ చేసేలా కూడా మార్పులు రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. దీనిపై ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప వారు ప్రజల సమస్యలను చర్చించారు.కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించావాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. అలాగే కొందరే ఎల్లకాలం పాలకులుగా ఉండడంతో భారత పాలనా తీరులో మార్పు రావడంలేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నా అది కేవలం పాలకులకు మాత్రమే ఉపయోగపడుతోంది. ఈ రకమైన సంస్కరణలకు జనం ఉద్యమించాలి. అప్పుడే పార్లమెంటులో చట్టం రాగలదు.




## పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీ
### స్పేస్ ఎక్స్ అరుదైన ఘనత

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఎలన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ అరుదైన ఘనతను సాధించింది. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ బూస్టర్ తిరిగి లాంచ్‌ప్యాడ్ దగ్గరకే చేర్చి చరిత్ర సృష్టించింది. దీంతో రాకెట్ ప్రయోగ టెక్నాలజీలో గణనీయమైన విజయాన్ని నమోదు చేసుకుంది. అమెరికాలోని టెక్సాస్ నుండి నిర్వహించిన ఈ చారిత్రాత్మక టెస్ట్ ఫ్లైట్, పునర్వినియోగ రాకెట్ సాంకేతికతను అభివృద్ధి చేయడానికి, అంతరిక్ష పరిశోధనల్లో తన సత్తాను చాటుకుంది స్పేస్ ఎక్స్. అపోలో ప్రోగ్రాం సాటర్న్ కంటే రెట్టింపు శక్తి కలిగిన బూస్టర్ రాకెట్ తెల్లవారుజామున ఆకాశంలోకి నీలిరంగు జ్వాలలకు చిమ్ముతూ నేలపైకి దూసుకువచ్చింది. వ్యోమనౌకలో రోదసీలోకి వెళ్లిన అమెరికాకు చెందిన బూస్టర్ సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ బూస్టర్ తిరిగి లాంచ్‌ప్యాడ్ దగ్గరకే చేర్చిన ఘనతను సాదించింది. ఆకాశం నుంచి వచ్చిన రాకెట్ బూస్టర్‌ను.. లాంచ్‌ప్యాడ్ దగ్గర ల్యాండ్ చేశారు సైంటిస్టులు. మనుషులను అంతరిక్షంలోకి పంపే పక్రియలో ప్రయోగాలు నిర్వహిస్తున్న స్పేస్ ఎక్స్.. మరి సరికొత్త ప్రయోగంతో చరిత్ర సృష్టించింది. ఈ ప్రయోగం ద్వారా రాకెట్ నుంచి విడిపోయిన 71 మీటర్ల బూస్టర్, 30 నిమిషాల తర్వాత ప్రయోగించిన చోటుకే వచ్చి సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. ఇలాంటి ప్రయోగం సక్సెస్ కావడం ఇదే తొలిసారి రాకెట్ బూస్టర్లను తిరిగి రప్పించడం స్పేస్ ఎక్స్‌కు కొత్తేమీ కాదు. ఉపగ్రహాలు, వ్యోమగాములను కక్ష్యలో ప్రవేశపట్టిన తర్వాత భూమికి తిరిగొచ్చే ఫాల్కన్-9 రాకెట్లకు ఉండే బూస్టర్లను తొమ్మిదేళ్లుగా రికవరీ చేస్తూనే ఉంది. అయితే మహాసముద్రాల్లో ఏర్పాటు చేసిన తేలియాడే ప్లాట్ ఫామ్‌లమీద లేదా కాంక్రీట్ శ్లాబులపై ల్యాండ్ అయ్యేవి. కానీ ఇలా భూమి మీద ఏర్పాటు చేసిన స్ట్రక్చర్‌లో ల్యాండ్ కావడం మాత్రం ఇదే తొలిసారి.

# పట్టుకుని వెళ్ళి కాల్చి చంపారు
### ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై మావోల లేఖ విడుదల



**ఖమ్మం,నేటిధాత్రి:**
ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. దంతెవాడ నారాయణపూర్ ఎన్ కౌంటర్‌లో 31 మంది మావోయిస్ట్‌లు అమరులయ్యారని.. గోవాడి, బొండోస్, తుల్తులి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ జరిగిందని, కార్పొరేట్ మైనింగ్ కంపెనీల కోసం పోలీసులు ఆపరేషన్ కగార్ నిర్వహించారని పేర్కొంది. అక్టోబర్ 4వ లేదీ ఉదయం 11.30 నుంచి రాత్రి 9 గంటల వరకు 11 సార్లు భద్రతా బలగాలు కాల్పులు జరిపారని.. ఎదురు కాల్పులు ల్లో 14 మంది మావోయిస్ట్‌లు అమరులు అయ్యారని, మరుసటి రోజు ఉదయం అక్టోబర్ 5న కాల్పుల్లో గాయపడ్డ 17 మందిని పట్టుకుని హత్య చేశారని పేర్కొంది. తూర్పు బస్తర్ డివిజన్ కమిటీని అంతం చేయడానికి ఫాసిస్ట్ పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడింది. అమరవీరుల ఆశయాలను స్మరించుకుంటూ విప్లవోద్యమం ముందుకు తీసుకు వెళతామని స్పష్టం చేసింది. తూర్పు బస్తర్ డీవిజన్ కమిటీ పేరుతో మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. కాగా అబూజ్‌మడ్ అడవుల్లో శుక్రవారం అంటే అక్టోబర్ 4 జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతదేహాలను పోలీసులు శనివారం దంతెవాడ జిల్లా కేంద్రానికి తరలించారు. అక్కడ బస్తార్ ఐజీ పి. సుందర్‌రాజన్ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టులో 13 మంది మహిళలు ఉన్నారని వెల్లడించారు. మృతులంతా ఇంద్రావతి ఏరియా కమిటీ పీఎల్‌జీఏ 6 బెటాలియన్ సభ్యులని తెలిపారు. మృతుల్లో ఇప్పటివరకు 15 మందిని పోలీసులు గుర్తించారు. వీరిపై రూ. 1.30 కోట్లు రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇంకా 16మంది మావోయిస్టులను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో మావోయిస్టులకు చెందిన 30 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అబూజ్‌మడ్ అడవుల్లో సుమారు 50 నుంచి 70 మంది మావోయిస్టులు సమావేశమైనట్లు సమాచారం రావడంతో ఎస్టీఎఫ్, బీఎస్ఎఫ్, బీఆర్‌జీ బలగాలు అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నేందూరు, తూలితూలి అడవుల్లోకి జవాన్లు చేరుకోగానే మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని, ప్రతిగా బలగాలు ఎదురు కాల్పులు నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాల్పులు జరిగాయన్నారు. క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో ఒక ఐఎంజీ మిషన్‌గన్, 4 ఏకే 47గన్స్, ఇతర తుపాకులు, బులెట్లు, బీజీయల్స్, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ తెలిపారు. దండకారణ్య కమిటీ సభ్యురాలు నీతి అలియాస్ ఉర్మిళపై రూ. 21లక్షల రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇప్పటికి గుర్తించిన వారిలో తెలంగాణ రాష్ట్రాని చెందిన వారు ఎవరూ లేరని, మిగతా వారి గుర్తించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగిస్తామని వెల్లడించారు.

# నగర ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడేనా?
**▶▶రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు ▶▶ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు**

**హైదరాబాద్,నేటిధాత్రి:**
హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, శివారు గ్రామాలు అన్నీ నగరంలో కలిసిపోతున్నాయి. దీనికితోడు గ్రామాల్లో ఉపాధి లేక ప్రజలు బతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వస్తున్నారు. దీనికితోడు టూ వీలర్, కార్లు తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నారు. వీటి ఉపయోగం పెరుగుతోంది. కరోనా తరవాత సొంత వాహనాల్లో వెళ్లడం అలవాటు చేసుకున్నారు. మెట్రో అందుబాటులోకి వచ్చినా ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడడం లేదు. మరోవైపు హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, అందుకు మించి అన్నట్లుగా నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. నగర రోడ్లపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఓ గంటలో గమ్యం చేరుకుంటామన్న భరోసా కలగడం లేదు. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేక పోతున్నారు. దీనికితోడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంలో పోలీసులు అలసత్వం కూడా తోడవుతోంది. దీంతో నిత్యం నగర జీవనం దుర్భరంగా మారుతోంది. అంబులెన్సులు కూడా పరుగెత్తలేని పరిస్థితి ఏర్పడింది. శని,ఆదివారాల్లో కడూఆ ట్రాఫిక్ తగ్గడం లేదు. మెహదీపట్నం నుంచి ఐటి కారిడార్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు ఉన్నాయి. వేలాది ఐటీ కంపెనీలు.. రోజుకు సుమారు 15,20 లక్షల మంది వాహనదారులు రాకపోకలు సాగించే అత్యధిక రద్దీ ప్రాంతం.. కావడంతో ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు కొదువ లేదు. దీనికి చెక్ పెట్టడానికి సైబరాబాద్ పోలీసులు అనేక కార్యక్రమాలను చేపడుతు న్నారు. తాజాగా ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్న, అత్యధికంగా వాహనాల రాకపోకలు సాగించే ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడున్న రోడ్లను విస్తరించి, ప్రత్యేకంగా ఫ్రీ లెఫ్ట్ వెల్లడానికి సరిపడా రోడ్లను విస్తరిస్తున్నారు. గచ్చిబౌలి ఐటీ జంక్షన్ వద్ద గచ్చిబౌలి పీఏఎస్ ఎంట్రెన్స్ నుంచి పోలీస్‌స్టేషన్‌లో పార్కింగ్ స్థలాన్ని తొలగించి ఐఐటీ జంక్షన్ వరకు అతిపెద్ద రోడ్డుగా విస్తరిస్తున్నారు. దాంతో సైబరాబాద్ సీపీ కార్యాలయం, ఓఆర్ఆర్ నుంచి గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు వెళ్లేవారు ఐఐఐటీ జంక్షన్ వద్ద సిగ్నల్ కోసం ఆగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక రోడ్డును నిర్మిస్తున్నారు. అంతేకాకుండా హెచ్‌సీయూ నుంచి వచ్చే ట్రాఫిక్ ఐఐఐటీ జంక్షన్ వద్ద ఆగకుండా లెఫ్ట్‌వెళ్లేవారు, నేరుగా వెళ్లేవారు సిగ్నల్ కోసం ఆగకుండా, జంక్షన్ వద్ద వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి రాయదుర్గం వైపు వెళ్లాలనుకునేవారు. ఐఐఐటీ వద్ద లెఫ్ట్ తీసుకొని, స్టేడియం వద్ద యూటర్న్ తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా రాయదుర్గం నుంచి షేక్‌పేట ఫ్లైఓవర్ వరకు, ఐకియా నుంచి హైటెక్‌సిటీ వరకు అక్కడి నుంచి మాదాపూర్ యశోద ఆస్పత్రి వరకు సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందించడానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. బయోడైవర్సిటీ వద్ద సిగ్నల్ ఫ్రీ జంక్షన్ ఏర్పాటు చేసి ఎలా సక్సెస్ అయ్యారో ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద అదే పద్ధతి కొనసాగించడానికి పోలీసులు కసరత్తు చేస్తున్నారు. మరో 20 రోజుల్లో సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణకు ఇప్పటికే హైరైజ్ కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏ చిన్న ట్రాఫిక్ జామ్ ఏర్పడినా, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే ట్రాఫిక్ పోలీసులకు తెలిసేలా కెమెరాలను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ (పీఎస్ ఐవోసీ)కి అనుసంధానం చేశారు. అక్కడి నుంచి సిబ్బంది ట్రాఫిక్‌ను మానిటరింగ్ చేస్తారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ సైతం పరిస్థితిని సమీక్షించేలా ఆయన కార్యాలయానికి కనెక్ట్ చేశారు. ఇటీవల భారీ వర్షాలు వచ్చినప్పుడు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటు సైతం సత్ఫలితాలు ఇస్తాయని, ఎన్నాళ్లుగానో ఉన్న ఐటీ కారిడార్ ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయని సైబరాబాద్ ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూరా సిగ్నల్ ఫ్రీ ప్రయాణాలు సాగేలా అండర్‌పాస్‌లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తున్నది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 వైపు నుంచి కేబీఆర్ పార్కు ప్రధాన గేటు వైపు 740 మీటర్ల మేర అతిపెద్ద భూగర్భ మార్గం నిర్మించనున్నారు. దీంతో ఐటీ కారిడార్, ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్‌పోస్ట్ కంటే ముందు ఉండే అండర్‌పాస్ నుంచి సిగ్నల్ చిక్కులు లేకుండా రాకపోకలు సాగించే వెసులుబాటు కలగనుంది. మూడు లేన్లుగా అండర్ పాస్ నిర్మాణానికి రూపకల్పన చేశారు. అలాగే సిగ్నల్ చిక్కులు లేకుండా జంక్షన్ల వారీగా బహుళ మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. జూబ్లీ చెక్‌పోస్ట్ వద్ద మాత్రం రెండో లెవల్‌లో ఓ వంతెన ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ. 192 కోట్లతో రెండు అండర్‌పాస్‌లు, ఓ వంతెన ప్రతిపాదించారు. యూసుఫ్‌గూడ వైపు నుంచి వచ్చే వాహనాలు మూడు లేన్ల వంతెన నుంచి జూబ్లీచెక్‌పోస్ట్ వైపు వెళ్లనున్నాయి. జూబ్లీచెక్‌పోస్ట్ నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్‌గూడ వైపు, కేన్సర్ ఆస్పత్రి వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్‌పాస్ వినియోగించాల్సి ఉంటుంది. జూబ్లీచెక్‌పోస్ట్ వద్ద రెండు వంతెనలు, ఓ అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఇందుకు రూ. 229 కోట్లు అవసరమని అంచనా వేశారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ ?36 (పెద్దమ్మ గుడి వైపు) మూడు లేన్ల చొప్పున రెండు వైపులా వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఆరు లేన్ల వంతెన అందుబాటులోకి రానుంది. రోడ్ నెంబర్?45 వైపు నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు వెళ్లేందుకు మూడు లేన్ల అండర్‌పాస్, యూసుఫ్‌గూడ వైపు వాహనాల కోసం మరో అండర్‌పాస్ ప్రతిపాదించారు. కేన్సర్ ఆస్పత్రి చౌరస్తా వద్ద ఓ అండర్‌పాస్, ఓ వంతెనను రూ. 83 కోట్లతో ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి మహారాజ అగ్రసేన్ చౌరస్తా వైపు వెళ్తాయి. అగ్రసేన్ చౌరస్తా వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి జర్నలిస్ట్ కాలనీ చౌరస్తా వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనదారులు వంతెన మీదుగా మహారాజ అగ్రసేన్ జంక్షన్ వైపు వెళ్లే అవకాశం కలుగుతుంది. ఇలా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రకరకాల ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చేయడం మరో ఎత్తు కావాలి. టూ వీలర్స్, ఆటోలకు ప్రత్యేక లైన్లు ఉంటే తప్ప కార్లు, బస్సులు సాఫీగా ముందుకు వెళ్లలేవు.



# పదేళ్లపాటు జైలులో నరకం
**●తల్లి అంత్యక్రిలయకు కూడా అనుమతి నిరాకరణ ●విషాదంగా ముగిసిన సాయిబాబా జీవితం**




**కాకినాడ,నేటిధాత్రి:**
అర్బన్ నక్సలైట్ పేరుతో పలువురు మేధావులు జైళ్లలో మగ్గుతున్నారు. అలా మగ్గుతున్న వారిలో ప్రొఫెసర్ సాయిబాబా కాలం చెందారు. వరవరవరావు కూడా సుదీర్ఘకాలం జైలులో మగ్గారు. దాదాపు పదేళ్ల కారాగారం అనుభవిం చారు. దాంతీ తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారు. తొంభై శాతం అంగవైకల్యం.. మానవ హక్కుల ఉద్యమంలో మమేకం.. పదేళ్ల కారాగార వాసం.. కన్నతల్లి చివరి చూపులకు నోచుకోలేని దైన్యం.. రెండుసార్లు నిరూపితమైన నిర్దోషిత్వం.. ఇదీ శనివారం కన్ను మూసిన ప్రొఫెసర్ గోకరకొండ నాగ(జీఎన్) సాయిబాబా(57) నేపథ్యం. సాయిబాబా, మరో ఐదుగురిపై మోపిన అభియోగాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) వర్తించదని ముంబయి హైకోర్టు తుదితీర్పు ఇచ్చేలోపు ఆయన పదేళ్లపాటు కారాగారం అనుభవించాల్సి వచ్చింది. శనివారం కన్నుమూసిన ప్రొఫెసర్ గోకరకొండ నాగ(జీఎన్) సాయిబాబా(57) నేపథ్యం. సాయిబాబా, మరో ఐదుగురిపై మోపిన అభియోగాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) వర్తించదని ముంబయి హైకోర్టు తుది తీర్పు ఇచ్చేలోపు ఆయన పదేళ్లపాటు కారాగారం అనుభవించాల్సి వచ్చింది. ఏపీలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం నల్లమిల్లిలో రైతు కుటుంబంలో సాయిబాబా 1967లో జన్మించారు. తల్లిదండ్రులు గోకరకొండ సత్యనారాయణమూర్తి, సూర్యావతి. ఐదేళ్ల వయసులో సాయిబాబాకు పోలియో సోకి రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నా.. చదువులో వెనుకబడలేదు. అమలాపురంలో డిగ్రీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లిష్ చదివారు. హైదరాబాద్‌లోని ఆంగ్ల, విదేశీ భాషల విశ్వవిద్యాలయం(నాటి సీఫెల్)లో ఎం.ఫిల్. చేశారు. 2003లో దిల్లీ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల రామ్‌లాల్ ఆనంద్ కళాశాలలో ఆంగ్లభాష సహాయ ఆచార్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2013లో దిల్లీ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 1992లో హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్‌లో ఆయన సభ్యులుగా చేరారు. అప్పటి నుంచి మానవ హక్కుల ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కాగా, ఉపా కేసు నేపథ్యంలో సాయిబాబాను దిల్లీ విశ్వవిద్యాలయం 2021లో ఉద్యోగం నుంచి తొలగించింది. మావోయిస్టు పార్టీకి చెందినవారితో కలిసి రివల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్(ఆర్‌డీఎఫ్) తరఫున సమావేశం ఏర్పాటు చేశారన్న ఆరోపణలపై 2014 మే నెలలో సాయిబాబాను మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు జేఎన్‌యూ విద్యార్థి హేమ్ కేశవదత్త మిశ్ర, ఉత్తరాఖండ్‌కు చెందిన పాత్రికేయుడు ప్రశాంత్ రాహి, మహేష్ కరిమన్ టిర్కీ, నారాయణ్ సాంగ్లీకర్, విజయ్ టిర్కీలనూ జైలుపాలు చేశారు. కరడు కట్టిన నేరగాళ్లను జైళ్లలోని అండా సెల్‌లో ఉంచుతారు. ఎవరినీ కలవనీయకుండా అలా చేస్తారు. వీల్‌ఛైర్‌కే పరిమితమై.. ఇతరుల సాయం లేకుండా దైనందిన కార్యకలాపాలూ నిర్వహించుకోలేని సాయిబాబాను కరోనా సమయంలో అలాంటి అండా సెల్‌లో ఉంచారు. దీంతో ఆయన నరకం అనుభవించారు. తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఎడమవైపు శరీరమంతా చచ్చుబడిపోయినా చికిత్స చేయించలేదని, నొప్పి నివారణ మాత్రలతో సరిపెట్టారని ఆయన ఆరోపించారు. అంగవైకల్యం, కరోనా ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని ఆయనకు బెయిల్ ఇవ్వాలంటూ కుటుంబ సభ్యులతోపాటు పలు పౌరహక్కుల సంఘాలు ప్రభుత్వానికి లేఖలు రాసినా ఫలితం లేకపోయింది. వైకల్యం, ఇతర సమస్యల కారణంగా సాయిబాబా ఆరోగ్యం క్షీణిస్తుండటంతో 2015 జూన్‌లో ముంబయి హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అదే ఏడాది డిసెంబరులో బెయిల్ రద్దు కావడంతో మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. 2016 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు మరోమారు బెయిల్ మంజూరు చేసింది. కానీ, 2017 మార్చిలో ఉపా చట్టం కింద సాయిబాబాను దోషిగా ప్రకటించి.. జీవితఖైదు విధిస్తూ మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సెషన్స్ కోర్టు తీర్పు చెప్పింది. దాంతో సాయిబాబాతోపాటు ఇతర నిందితులను నాగ్‌పుర్ కేంద్ర కారాగారానికి తరలించారు. గడ్చిరోలి కోర్టు తీర్పుపై విచారణ జరిపిన ముంబయి హైకోర్టు.. 2022 అక్టోబరు 14న ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. ఈ తీర్పును మర్నాడే సుప్రీంకోర్టు నిలిపివేసింది. పునర్విచారణ జరపాలని హైకోర్టును ఆదేశించింది. మళ్లీ విచారణ జరిపిన ముంబయి హైకోర్టు.. 2024 మార్చి 5న సాయిబాబా తదితరులను నిర్దోషులుగా ప్రకటించింది. కేసులో సమర్పించిన సాక్ష్యాలు నమ్మశక్యంగా లేవని పేర్కొంది. 2014 నుంచి 3,588 రోజులపాటు జైలులోనే ఉన్న ప్రొఫెసర్ సాయిబాబా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. నరాలు దెబ్బతినడం, కాలేయ సమస్యలు, బీపీ తదితర సమస్యలు చుట్టుముట్టాయి. వీటితోపాటు హృద్రోగ సమస్యలు కూడా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ప్రొఫెసర్ సాయిబాబాతోపాటు విప్లవ రచయితర సంఘం (విరసం) నేత వరవరరావు ఆరోగ్యం దెబ్బతినడంతో వారి బంధువులు, అభిమానుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఆ తర్వాత 2022 అక్టోబర్‌లో బాంబే హైకోర్టులోని నాగ్‌పూర్ బెంచ్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. ఈ తీర్పుపై మహారాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లడంతో సాయిబాబా విడుదలపై సుప్రీంకోర్టు 2022 అక్టోబర్‌లో స్టే ఇచ్చింది. ఆ కేసులో మహారాష్ట్ర సర్కారు వాదనను తిరిగి వినాలని బాంబే హైకోర్టుకే రిఫర్ చేసింది. దీంతో ఈ ఏడాది మార్చి 5న బాంబే హైకోర్టు ఆయనను మరోసారి నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.
మార్చి 7న నాగ్‌పూర్ కేంద్ర కారాగారం నుంచి ఆయన విడుదలయ్యార. కోర్టు తీర్పు నేపథ్యంలో సాయిబాబా .. హైదరాబాద్‌లో భార్య వసంత, కుమార్తె మంజీరాతో కలిసి నివాసం ఉంటున్నారు. జైల్లో ఉండగానే 'నేను చావును నిరాకరిస్తున్నాను', 'వై డు యూ ఫియర్ మై వే సోమచ్' పేరుతో కవితలు, లేఖలతో సాయిబాబా సంకలనం రచించారు. వైకల్యం ఉన్న తనను ఎంతో జాగ్రత్తగా పెంచిన తల్లికి అనారోగ్యంగా ఉందని, ఆమెను చూసేందుకు వెళ్లడానికి పెరోల్ ఇవ్వాలని వేడుకున్నా ఎవరూ పట్టించు కోలేదని, చివరికి కన్నతల్లి చనిపోయిన తర్వాత చివరి చూపులకు, కర్మకాండలకు హాజరయ్యేందుకూ అనుమతి లభించలేదని జైలు నుంచి విడుదలైన తర్వాత ఓ సందర్భంలో ఆయన వాపోయారు.

## ఉక్కిరిబిక్కి చేస్తున్న వైవిధ్య వాతావరణం



**హైదరాబాద్,నేటిధాత్రి:**
అక్టోబర్ నెలలో సాధారణంగా చలి ఉండాలి. కానీ ఇప్పుడు భిన్నమైన వాతావరణంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఉక్కపోతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం ఎండలు దంచేస్తుంటే.. సాయంత్రం అడపాదడపా వర్షం కురుస్తుంది. ఆ వెంటనే చలి తీవ్రత ఉంటుంది. ఇక రాత్రి ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా విరుద్ధమైన వాతావరణంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇలాంటి వాతావరణం గతంలో ఎన్నడూ చూడలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉదయం 7 నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నాడు. సాయంత్రం 5 వరకు ఎండ తీవ్రత ఉంటున్నది. ఎండ తీవ్రతతోపాటు ఉకపోత అధికంగా ఉంటుంది. ఈ వేడికి వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ప్లలె, పట్టణం అనే తేడా లేకుండా.. ఇలాంటి వాతావరణం గత వారం రోజులుగా ఉంటున్నది. 20 నిమిషాలు బయట తిరిగితేనే.. త్వరగా డీహైడ్రేషన్‌కు గురై.. తొందరగా అలిసిపోతున్నారు. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో ఈ పరిస్థితులు అధికంగా ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. ఈ వేడి కారణంగా తాము పని చేసుకోలేకపోతున్నట్టు రైతులు వాపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయం కావడంతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రంతా ఫ్యాన్లు, ఏసీలు తిరుగుతున్నా ఉకపోత నుంచి ఉపశమనం లభించడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్లోబల్‌వార్మింగ్‌కు తోడు క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు అంటున్నారు. దీనికితోడు కరెంట్ కోతలు పెరిగాయి. గతంతో పోలిస్తే కరెంట్ కట్స్ నిత్యం కనిపిస్తున్నాయి. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మాత్రం సాగడం లేదు. ఎసిలు, ఫ్యాన్లు లేకుండా గడపలేని పరిస్థితి వచ్చింది. కరెంట్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని అధికారులు కూడా అంచావేస్తున్నారు.




# రూ.500 కోట్ల క్లబ్‌లో ఎన్టీఆర్ 'దేవర'

ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన దేవర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఫస్ట్ రోజే నుంచే కలెక్షన్ల సునామీ సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా రూ.500 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ అయ్యింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మొదటిరోజు రూ.172 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.243 కోట్ల వసూళ్లను సాధించింది. చాలా రోజుల తర్వాత తారక్ సోలోగా రావడంతో ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. యువసుధా ఆర్ట్స్ పతకంపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.



## రాహుల్‌ని టార్గెట్ చేసిన శ్రద్ధాకపూర్?

'స్త్రీ2' విజయంతో మంచి జోష్ మీద ఉన్నది బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ సినీ రచయిత రాహుల్‌తో రిలేషన్‌లో ఉన్నదని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి పలు పార్టీలకు హాజరైన ఫొటోలు కూడా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి అనే అంశాల గురించి శ్రద్ధా కపూర్ మాట్లాడటం చర్చనీయాంశమైంది. 'పెళ్లి ముఖ్యం కాదు. బంధమే ముఖ్యం. సరైన వ్యక్తిని భాగస్వామిగా ఎంచుకుంటే జీవితం అందంగా ఉంటుంది. ఇష్టమైన వ్యక్తితో సమయాన్ని గడపటం నాకిష్టం. కలిసి డిన్నర్‌కి వెళ్లడం, సినిమాలు చూడటం, ప్రయాణాలు చేయడం.. అవన్నీ నాకెంతో సంతోషాన్నిస్తాయి.' అంటూ చెప్పుకొచ్చింది శ్రద్ధాకపూర్. శ్రద్ధ మాట్లాడిన ఈ మాటలన్నీ రాహుల్‌ని ఉద్దేశించే అనీ పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలావుంటే.. రీసెంట్‌గా రాహుల్‌ని తన ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసింది శ్రద్ధా.



## దర్శకుడు లోకేష్ కనకరాజ్‌పై విజయ్ తండ్రి ఫైర్

విజయ్‌తో లోకేష్ కనకరాజ్ చేసిన 'లియో' వసూళ్ల పరంగా సునామీ సృష్టించిన విషయం తెలిసిందే. అయితే.. ఈ సినిమా విషయంలో దర్శకుడిగా లోకేష్ చేసిన తప్పులను హీరో విజయ్ తండ్రి, సీనియర్ దర్శకుడు జోసఫ్ విజయ్ చంద్రశేఖరన్ ఎత్తి చూపారు. 'విడుదలకు వారం ముందే 'లియో' చూశాను. నాకు కథ, స్క్రీన్‌ప్లే విషయాల్లో కొన్ని తప్పులు కనిపించాయి. వెంటనే దర్శకుడు లోకేష్ కనకరాజ్‌ని పిలిచి వాటిపై డిస్కస్ చేశాను. కానీ అతను అంగీకరించలేదు. ఈ రోజుల్లో దర్శకులు తమ తప్పిదాలను అంగీకరించేందుకు సిద్ధంగా లేరు. చివరకు సినిమా విడుదలయ్యాక నా ప్రశ్నలే క్రిటిక్స్ నుంచి కూడా వచ్చాయి.' అన్నారు చంద్రశేఖర్. ఇదిలావుంటే.. రీసెంట్‌గా లోకేష్ కనకరాజ్ ఈ విషయం గురించి ప్రస్తావిస్తూ 'నా వరకు 'లియో' ఓ అద్భుతం. అవకాశం ఉంటే ఆ సినిమాకు సీక్వెల్ చేయడానికి రెడీగా ఉన్నాను. విజయ్ ప్రస్తుతం పాలిటిక్స్‌పై దృష్టి పెట్టారు. భవిష్యత్తులో ఆయన సినిమా చేసే అవకాశం ఉంటే.. 'లియో 2' కథ చెబుతాను. దానికి 'పార్తీబన్' అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసుకున్నా. ఇది 'లియో'కు వందరెట్లు గొప్పగా ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చారు లోకేష్ కనకరాజ్.



## నా సమస్య తెలిసే పెళ్లి చేసుకున్నాడు


అర్థం చేసుకునే భర్త అందరికీ దొరకడు. ఆ విషయంలో నేను అదృష్టవంతురాలిని. నా బలహీనతల్ని కూడా ప్రేమించే వ్యక్తి నాకు భర్తగా రావడం అదృష్టం కాక మరేంటి? అని అంటున్నది బాలీవుడ్ సూపర్‌హీరోయిన్ అలియాభట్. రీసెంట్‌గా తనకున్న మానసిక రుగ్మత గురించి ఆమె ఓ కార్యక్రమంలో బయట పెట్టారు. 'నాకు చిన్నప్పట్నుంచీ హైపర్ టెన్షన్ సమస్య ఉన్నది. అయినదానికీ కాని దానికీ టెన్షన్ పడిపోవడం నా బలహీనత. ఒక్కోసారి ఈ విషయంలో నియంత్రణ కోల్పోతుంటా. ఈ విషయం తెలిసి కూడా నన్ను పెళ్లి చేసుకున్నాడు రణబీర్. రెండేళ్ల క్రితం క్రిస్మస్ టైమ్‌లో ఇద్దరం లంచ్‌కి బయటకు వెళ్లాం. అప్పుడు అనుకోకుండా ఈ సమస్య తలెత్తింది. అలాగే మా కుమార్తెకు 'రాహా' అని పేరు పెట్టిన తర్వాత మీడియాకు పరిచయం చేద్దామని ఫస్ట్‌లో అనుకున్నాం. కానీ.. నా హైపర్ టెన్షన్ వల్లే అది కుదర్లేదు. నిజానికి ఇది కనిపించనంత పెద్ద సమస్య. దాన్ని భరించే వాళ్లకు ఓర్పు అవసరం. నేను ఇలా హైపర్ టెన్షన్‌కి గురైన ప్రతిసారీ.. రణబీర్ తెలివిగా టాపిక్ మార్చేసి ఏవేవో మాట్లాడుతూ, నన్ను మామూలు మనిషిని చేస్తాడు.' అంటూ చెప్పుకొచ్చింది అలియా.

## సూర్య కంగువ తెలుగు, తమిళం ఆడియో లాంచ్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో నటిస్తోన్న చిత్రం కంగువ శివ దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. కంగువ నవంబర్ 14న తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడులవుతున్న విషయం తెలిసిందే. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉన్నారు. తాజాగా ఆడియో లాంచ్ అప్‌డేట్ వచ్చేసింది. తెలుగు, తమిళ ఆడియో లాంచ్ ఈవెంట్స్‌కు అతిథులను ఫైనల్ చేశారు మేకర్స్. తెలుగు ఈవెంట్‌కు గ్లోబర్ స్టార్ ప్రభాస్, తమిళ వెర్షన్ ఈవెంట్‌కు సూపర్ స్టార్ రజినీకాంత్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ చిత్రం ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో విడుదలవుతుండటంతో అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తుంది. ఓవర్సీస్ విషయానికొస్తే నార్త్ అమెరికాలో %ూతీఫ్ప్రఋఅస్త్రఅతీఋ%, యూకేలో యశ్ రాజ్ ఫిలిమ్స్ , సింగపూర్‌లో హెూం స్క్రీన్, గల్ఫ్ దేశాల్లో విడుదల చేస్తుంది. ఈ మూవీని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## ఉపేంద్ర యూఐ థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కాంపౌండ్ నుంచి వస్తోన్న పాన్ ఇండియా చిత్రం 'యూఐ' ఉపేంద్ర కథనందిస్తూ.. డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని మనోహరన్-శ్రీకాంత్ కేపి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రీష్మా నానయ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటి పోషిస్తోంది. ఈ చిత్రానికి కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. మేకర్స్ తాజాగా మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. పోనీ టెయిల్‌తో స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న ఉపేంద్ర చేతిలో గన్ పట్టుకోగా.. బ్యాక్ డ్రాప్‌లో హెలికాప్టర్లు గమనించవచ్చు. ఈ చిత్రాన్ని కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన సౌండ్ ఆఫ్ యూఐ ఎలాంటి థీమ్‌తో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఉపేంద్ర అశ్వంపై యుద్ధవీరుడిలా కనిపిస్తున్న లుక్‌తోపాటు మేకింగ్‌లో హిస్టరీ. సినిమాను మరోసారి పునర్నిర్వచించేందుకు ఉపేంద్ర ఈ అక్టోబర్‌లో కీర్తి మార్గంలో రాబోతున్నాడంటూ మేకర్స్ షేర్ చేసిన అప్‌డేట్ ఇప్పటికే సినిమాపై అంచనాలు అమాంతం పెంచేసుంది. యూఐ అనౌన్స్‌మెంట్ వీడియోతో ఉపేంద్ర ఈ సారి పాన్ ఇండియా బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు చెప్పకనే చెబుతున్నాడు. ఈ చిత్రాన్ని లహరి ఫిలిమ్స్, వీనస్ ఎంటర్‌టైనర్స్ సంయుక్త నిర్మాణంలో తెరకెక్కిస్తున్నారు.






# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





# పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



# శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హాలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

**ఓ పాఠకురాలు**

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ౌ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రోటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ౌ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ౌ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..

# సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ౌ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ౌ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూలీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ౌ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్క్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

# రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్ఫరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.


మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

## ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!



ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

### పోషకాలు..

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

### జీర్ణశక్తి..

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.



### బరువు..

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

### గుండె ఆరోగ్యం..


ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎనర్జీ..

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# బకాయిలున్న మిల్లర్లకు వడ్లు ఇవ్వొద్దు!

## దొంగ మిల్లర్లను గుర్తించి ఏరివేయండి?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## సివిల్ సప్లయ్‌పై సబ్ కమిటీ సత్తా చూపిస్తుందా? కాలయాపనతో దాట వేస్తుందా..?

- దొంగ మిల్లర్లను గుర్తించి ఏరవేయండి?
- దళారుల ముసుగులో వున్నవారిని గుర్తించి తప్పించండి.
- ఇంత కాలం దోచుకున్నదంతా కక్కించండి.
- ఏజెన్సీల పేరుతో దగా చేసిన వారిపై కేసులు నమోదు చేయండి!
- దళారుల అవతారంలో వున్న వారికి మిల్లులే లేవు!
- అసలైన మిల్లర్లకు దళారులతో సంబంధం లేదు.
- యూనియన్ల పేరుతో చెలామణీ అవుతున్న వారి బకాయిలు వసూలు చేయండి!
- దళారీ వ్యవస్థకు చరమగీతం పాడండి!
- ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిని తప్పించండి.
- వారి ప్రమేయం లేకుండానే మిల్లర్లకు నేరుగా వడ్లు ఇవ్వండి.
- డిపాజిట్లను వ్యతిరేకిస్తున్న వాళ్లంతా బకాయిదారులే!
- డిపాజిట్లు చెల్లిస్తే తిరిగి బకాయిలకింద పోయాయని భయం!
- ఈ విషయంలో సబ్ కమిటీ కఠినంగా వ్యవహరించాలి.
- నీతిగా వ్యాపారం చేసేవారినే నమ్మండని మిల్లర్ల డిమాండ్.
- దొంగ మిల్లర్లను నమ్మి మళ్ళీ మళ్ళీ మోసపోవద్దని అసలైన మిల్లర్ల సూచన.
- దొంగ మిల్లర్ల మూలంగా వ్యవస్థ మీద అపనమ్మకం పెరుగుతోంది.
- మిల్లర్లందరినీ సమాజం దోషులుగా చూస్తోంది.
- కొన్ని జిల్లాలోనే కాదు అన్ని జిల్లాలో దాడులు చేయండి.
- దాడులు చేసి అధికారులు ఎందుకు మమ అనిపించడం మానుకోండి.
- మిల్లర్లపై కేసులెందుకు నమోదు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు.
- ఇలా అయితే వేల కోట్లు ఎప్పుడు వసూలు చేస్తారు?
- డిపాజిట్లు చేయడానికి అసలైన మిల్లర్లు ససేమిరా అనడం లేదు.
- బకాయిలు ఎక్కడ చెల్లించాల్సి వస్తుందోనని డిపాజిట్లు వద్దంటున్నారు.
- ఫ్రీగా వడ్లు తీసుకోవడం అలవాటు చేసుకొన్న దొంగ మిల్లర్లకు మింగుడు పడడం లేదట!
- సబ్ కమిటీ పకడ్బందీ నిర్ణయాలు చేస్తేనే బకాయిలు వసూలౌతాయి.
- మిల్లర్లకు ముకుతాడు వేస్తేనే బకాయిలకు మోక్షం వస్తుంది.
- బకాయిలు ఇప్పటికైనా వసూలు చేయకపోతే ఇక అంతే సంగతులు.
- ఇంకా కాలయాపన చేసే మొదటికే మోసం వస్తుంది.
- సామాన్యుల నుంచి చిన్న చిన్న బకాయిలు ముక్కు పిండి వసూలు చేస్తారు.
- ఇంటి పన్ను కట్టకపోతే చావు డప్పు మోగిస్తారు.
- ఆదాయపు పన్ను కట్టకపోతే దాడులు చేస్తారు.
- ప్రభుత్వానికి వేల కోట్ల బకాయిలున్న మిల్లర్లను ఎందుకు వదిలేస్తున్నారు.
- పదేళ్ల నుంచి చర్యలకు ఎందుకు ఉపక్రమించలేదు.
- వ్యవసాయమే ప్రధాన ఆదాయమైన మన దేశంలో సాగు సంపదను దోచుకుంటే ఎందుకు చూస్తూ ఊరుకుంటున్నారు.
- బకాయిలు వేల కోట్లకు చేరుకున్న సివిల్ సప్లయ్ ఎందుకు మొద్దు నిద్ర వీడడం లేదు!
- దొంగ మిల్లర్లను వదిలేస్తారా!
- దళారుల కొమ్ము కాస్తూనే వుంటారా!
- అధికారికంగా లూటీ చేస్తున్నా కళ్లు మూసుకుంటారా?

హైదరాబాద్,నేటిధాత్రి:

బకాయిలున్న మిల్లర్లకు వడ్లు ఇవ్వకండి. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు. తెలంగా ణలో అసలైన మిర్లర్లు. అంటే తెలంగాణలో అసలైన మిల్లర్లు వేరు, దొంగ మిల్లర్లు వేరే వున్నారా? అన్న అనుమానం అసలే వద్దు. గత కొన్ని రోజులుగా నేటిదాత్రి వరస కథనాలు రాస్తూనే వుంది. వాటిలో దొంత మిల్లర్ల బాగోతాలను వెలుగులోకి తెస్తూనే వుంది. మిల్లర్ల ముసుగులో దళారులు చేరి, ఏజెన్సీల పేరుతో సాగిస్తున్న దోపడీ గురించి నేటిదాత్రి వాస్తవ కథనాలను పాఠకులు ముందుకు తెస్తూనే వుంది. అసలు మిల్లులే లేకుండా మిల్లర్లుగా ఎలా చెలామణి అవతున్నారు. గోడౌన్లు లేకుండా ఇతరల గోడౌన్లను ఎలా చూపిస్తున్నారు. అసలు వడ్లు తమవి కాకున్నా కాకిలెక్కలు ఎలా చెబుతున్నారు. అధికారులను ఎలా బురిడీ కొటిస్తున్నారు. ప్రభుత్వాన్ని ఎలా మోసం చేస్తున్నారన్న సంగతి వెలుగులోకి వచ్చిందే. కనీసం ఇప్పటికైనా దొంగల చేతికి తాళాలివ్వడం ఆపేయాలి. కొత్త ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టాలి. ముందుగా వడ్ల కొనుగోలు అంశంలో దళారీ వ్యవస్థ లేకుండా చేయాలి. ప్రభుత్వం దొంత మిల్లర్ల ముసుగులో వున్న వారిని గుర్తించాలి. వారికి వడ్లు ఇవ్వడం ఆపేయాలి. లేకుంటే నెల రోజుల్లోనే అంతా తారు మారు చేస్తారు. మళ్లీ వడ్లు తమ ఖాతాలో వేసుకుంటారు. ప్రభుత్వానికి ఎగనామం పెడతారు. అందుకే దొంగ మిల్లర్లను ఏరివేయండి. దళారులు ముసుగులో వున్న వారిని గుర్తించి తప్పించండి. ఇంత కాలం దోచుకున్నదంతా కక్కించండి. ఏజెన్సీల పేరుతో దగా చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయండి. దళారుల అవతారంలో వున్నవారికి మిల్లులే లేవు. అసలైన మిల్లర్లకు దళారులతో సంబంధం లేదు. యూనియన్ల పేరుతో చెలామణి అవుతున్న వారి బకాయిలు ముక్కుపిండి వసూలు చేయండి. మొత్తంగా దళారీ వ్యవస్థకు చరమగీతం పాడండి. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిని మిల్లర్ల లిస్టు నుంచి తప్పించండి. దళారులతో సంబంధం లేకుండా నేరుగా మిల్లర్లకే వడ్లు ఇవ్వండి. డిపాజిట్లు వ్యతిరేకిస్తున్నవారంతా బాకాయిదారులే. డిపాజిట్లు చెల్లిస్తే తిరిగి బాకాయిల కింది సొమ్ము పోతుందని భయపడుతున్నవారే. ఈ విషయంలో సబ్ కమిటీ కఠినంగా వ్యవహరించాలి. సివిల్ సప్లయ్ అదికారులు ఇప్పటికైనా అంకితభావంతో పనిచేయాలి. నీతిగా వ్యాపారం చేసే మిల్లర్లనే నమ్మండని మిల్లర్ల యజమానులే కోరుతున్నారు. వారి మాటలను పరిగణలోకి తీసుకోవాలి. దొంగ మిల్లర్ల వ్యవస్థ మూలంగా తమ మీద అపనమ్మకం పెరుగుతోందని ఆవేదన చెందుతున్నారు. దోచుకుంటున్నది కొందరైతే మొత్తం వ్యవస్థ మీదకే సమాజం వేలెత్తి చూపుతోంది. నిజానిజాలు తెలియక పోవడంతో మిల్లర్లంతా దొంగలే అన్న భావన ఏర్పడుతోంది. దాంతో మిల్లర్లంతా దోషులే అన్న అపవాదు మూటగట్టుకోవాల్సివస్తుందని అసలైన మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన చెందుతున్నారు. కొన్ని జిల్లాలో విజిలెన్స్ దాడులు చేసి అదికారులు మమ అనిపిస్తున్నారు. అన్ని జిల్లాల్లో దాడులు నిర్వహస్తేనే దోషులెవరు? దొంగలెవరు? నిజాయితీ పరులైన మిల్లర్లు ఎవరు అన్నది తేలుతుందని అంటున్నారు. దొంగ మిల్లర్లను వదిలేసి, అసలైన మిల్లర్లను అధికారులు వేదిండం మానుకోవాలని కూడా సూచిస్తున్నారు. అసలైన దోషులును పట్టుకోక వారికి వత్తాసు పలికే అధికారులే లేనిపోని అపోహలు, అగాధాలు సృష్టిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దోషులైన దొంగ మిల్లర్లను వెనకేసుకొస్తూ, వారికి కొమ్ము కాస్తూ వుంటే వారి నుంచి వేల కోట్లు ఎప్పుడు వసూలు చేస్తారు. చిన్న చిన్న మిల్లర్లను ఇబ్బంది పెట్టి అదికారులు ఏం సాధిస్తారన్నది అర్ధం కాని ప్రశ్న. ప్రభుత్వం డిపాజిట్లు కోరడంలో తప్పు లేదు. అసలైన మిల్లర్లు డిపాజిట్లకు వ్యతిరేకం కాదు. వారి ఎక్కడా డిపాజిట్లను వ్యతిరేకించడం లేదు. దొంగ మిల్లర్లు డిపాజిట్లను వ్యతిరేకించడంతో అసలైన మిల్లర్లు కూడా అబాసు పాలౌతున్నారు. మిల్లర్లంతా డిపాజిట్లు వద్దంటున్నారన్న సంకేతాలు పంపిస్తున్నారు. దళారుల ముసుగులో వున్న దొంగ మిల్లర్లు, కొందరు యూనియన్ నాయకులు కూడ బలుక్కొని డిపాజిట్లను వ్యతిరేకిస్తున్నారు. అందుకు కారణాలున్నాయి. వారు ఇప్పటి వరకు ప్రభుత్వానికి బకాయిలు చెల్లించకుండా దర్జా వెలగబెడుతున్నారు. కోట్లు కొల్లగొట్టి కడుపు నింపుకున్నారు. ఒక వేళ ఇప్పుడు డిపాజిట్లు చెల్లిసే అవి బకాయిల కింద జమ చేస్తారన్న అనుమానంతో వద్దని మొండికేస్తున్నారు. లేని పోని రాద్దాంతం చేస్తున్నారు.మొత్తం మిల్లర్ల వ్యవస్థను భ్రష్టుపట్టి స్తున్నారు. మిల్లర్లకు చెడ్డ పేరు తెచ్చిపెడుతు న్నారు. ప్రస్తుతం మన దేశంలో రైతులు ఎక్కడైనా అమ్ముకునే వెసులుబాటు వుంది. ఏ రాష్ట్రానికైనా వెళ్లి ధాన్యం అమ్ముకునే వీలుంది. అలాంట ప్పుడు ప్రభుత్వానికి , రైతుకు మధ్య దళారులు అవసరం లేదు. దళారీ వ్యవస్థ ప్రైవేటు రంగంలో వుంటుంది. కాని ప్రభుత్వమే దళారీ వ్యవస్థను ప్రోత్సహించడం వల్ల అటు రైతు లాభపడడం లేదు. ఇటు ప్రభుత్వానికి బకాయిలు వసూలు కావడం లేదు. రూపాయి ఖర్చు లేకుండా ఏటా దళారులు కోట్లు కూడబెట్టు కుంటున్నారు. ప్రభుత్వానికి వేల కోట్లు బకాయిలు పడ్డారు. డిపాజిట్ల విషయంలో ఫ్రీగా వడ్లు తీసుకోవడం అలవాటు చేసుకున్న దొంగ మిల్లర్లకు మింగుడు పడడం లేదు. కాని అసలైన మిల్లర్లు తమకు మిల్లింగ్ చార్జీలు చాలంటున్నారు. అందువల్ల దొంగ మిల్లర్లకు కిలో వడ్లు కూడా ఇవ్వొద్దని మిల్లర్లు కోరుతు న్నారు. రాష్ట్రంలో సుమారు రెండు వేలకు పైగా మిల్లులున్నాయి. అందులో రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లకు వేరువేరు సంఘాలు న్నాయి. కాని ఈ రెండు వ్యవస్థలను మేనేజ్ చేసే దళారీలుగా చెలామణి అవుతున్న దొంగ మిల్లర్లకు అసలు మిల్లులే లేవు. అలా చెలామణి అవుతున్న వారిలో నాలుగు ఏజెన్సీలకు చెందిన వాళ్లు ఐదు వందల వరకు వుంటారు. దొంగ మిల్లర్లకు అసలు మిల్లులే లేనందున వారికి వడ్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. వారికి వడ్లు ఇచ్చినా మళ్లీ మిల్లింగ్ చేయాల్సింది అసలైన మిలర్లే. అందుకని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ఈసారి నుంచి ఖచ్చితంగా అసలైన మిల్లర్లకే వడ్లు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలి. అమలు చేయాలి. దొంగ మిల్లర్లకు ఇప్పుడు ముకు తాడు వేయకపోతే బకాయిలు మరింత పెరిగిపోతాయే తప్ప తగ్గవు. ఇప్పటికే వేలాది కోట్ల రూపాయలు బాకీ పడ్డారు. వాటిని తీర్చడం వారికి కూడా గగనమే. ఎందుకంటే తేరగా వచ్చిన సొమ్ములు ఖర్చు చేశామని చెబుతారు. కాని ఆస్దులు దాగి వుంటాయి. వాటి లెక్కలు తీయడం ఎవరి వల్ల కాదు. అందుకే ముందు దొంగ మిల్లర్లను ఏరివేయాలి. దొంగమిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయకపోతే మొదటికే మోసం వస్తుంది. సహజంగా ఇంటి పన్ను చెల్లించని వారి మీద మున్సిపల్ అధికారులు జులం చూపిస్తారు. ఆదాయపు పన్ను చెల్లించని వారి ఇంటి మీద మూకుమ్మడి దాడులు చేస్తారు. మరి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి బాకీ వున్నారని తెలిసినా మిల్లర్లను ఎందుకు వదిలేస్తున్నారు. ఏదో ఒక ఏడాది సమస్య కాదు. పదేళ్లుగా ప్రభుత్వానికి వేల కోట్లు బాకీ పడిన దళారీ మిల్లర్లను ఇంకా ఎంత కాలం ఉపేక్షిస్తారు. పదేళ్లుగా బకాయిలు వసూలు చేయకుండా నిర్లక్ష్యం చేయడమే తప్పు. వారిని ఉపేక్షించి మీన మేషాలు లెక్కిస్తున్నారు. మన దేశమే వ్యవసాయాదారిత జీవనం. సాగు ఆదాయాన్ని అప్పనంగా మింగుతున్న మిల్లర్లను ప్రభుత్వాలుఎందుకు వదిలేస్తు న్నాయి. ప్రభుత్వానికి వేల కోట్లు బకాయిలు పడుతున్న మిల్లర్ల నుంచి పదేళ్లుగా బకాయిలు వసూలు చేయకుండా సివిల్‌సప్లప్ అధికారులు ఎందుకు మొద్దు నిద్రపోతున్నారు? దొంగ మిల్లర్లను ఇప్పటికైనా కట్టడి చేస్తారా? వారి నుంచి బకాయిలు చేస్తారా? లేకుంటే గత ప్రభుత్వంలాగానే వదిలేస్తారా? పాలకులు మారినా,అదికారులు దొంగ మిల్లర్లకు కొమ్ముకాస్తూనే వుంటారా? అధికారికంగా ప్రభుత్వ సొమ్మును లూటీచేస్తున్నవారిని ఉపేక్షిస్తారా? ఇంకా కళ్లు మూసుకొని నటిస్తుం టారా? అన్న ప్రశ్నలు ఏకంగా అసలైన మిల్లర్ల నుంచే వినిపిస్తున్నాయి. ఈ మాటలు సివిల్ సప్లయ్ అదికారులకు వినిపిస్తున్నాయా? లేదా అన్నది తేలాల్సివుంది. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తారా? లేక యదావి దిగానే తమ పనితాము చేస్తామని కళ్లు మూసు కుంటారా? వేచి చూడాలి.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999